కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
గురువారం 21 డిసెంబర్ 2023 16 పేజీలు

# కరోనా కలకలం



## నమోదవుతున్న కేసులు
## రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు
## అప్రమత్తమైన వైద్యాధికారులు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కరోనా కలకలం రేపుతుంది. గత రెండేళ్లుగా కరోనా వైరస్‌ను ప్రజలు మర్చిపోయి ప్రశాంతమైన జీవనం గడుపుతున్నారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో తిరిగి కరోనా కలకలం ఏర్పడడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా రాష్ట్రంలో తొమ్మిది కరోనా కేసులు నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సబ్‌వేరియంట్ గుర్తింపుకు జాగ్రత్తలు తీసుకోవాలని వేరియంట్ ప్రబలకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడంతో రాష్ట్రంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.

2లో..

### పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను

# సిద్ధం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్




2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను ఇప్పటి నుండే సిద్ధం చేయాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్లను, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలతో పార్లమెంట్ ఎన్నికల సంసిద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



# తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు

### సమ్మక్క, సారక్క గిరిజన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సీటీ ఏర్పాటుపై ప్రధాని మోడీకి ధన్యవాదాలు

### జీరో ఓవర్‌లో మాట్లాడిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణకు జాతీయ పసుపు బోర్డు, సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి ధర్మపురి అరవింద్ పార్లమెంట్‌లో బుధవారం జీరో అవర్‌లో మాట్లాడుతూ సర్, గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రధానిమోడీ నాయకత్వంలోని మా ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేసింది.

2లో...

# ఉపాధి పనులకు.. బ్రేక్

- పనులు అడిగిన కూలీలకు దొరకని పనులు
- పనుల నిర్వహణను గాలికి వదిలిన అధికారులు
- ఉపాధి దొరకక అవస్థలు పడుతున్న కూలీలు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారుల నిర్లక్ష్యానికి నీరుగారిపోతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను పూర్తిగా నివారించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం పేదల దరికి చేరడం లేదు.



16 లో..

# పోలీస్ సిబ్బంది సంక్షేమమే ధ్యేయం

### - విశ్రాంతి గదులను ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహాజన్



16లో...

# కరోనా కలకలం

మొదటి పేజీ తురువాయి..

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హైద్రాబాద్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో కూడా కేసులు నమోదవుతుండడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరింత అప్రమత్తమైంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా ముందస్తు చర్యలు చేపట్టారు. 2019 డిసెంబర్‌లో మొదటిసారిగా చైనాలో గుర్తించారు. 2020 జనవరిలో భారతదేశానికి వ్యాపించడంతో వివిధ రాష్ట్రాల్లో భారీగా కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. వేలాది మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు చికిత్సలు చేయించుకుని ప్రాణహాని నుండి బయటపడ్డారు. సుమారు సంవత్సరన్నర కాలం పాటు కరోనా మహమ్మారితో జనం ఎనో ్న ఇబ్బందులు పడ్డారు. ప్రాణ నష్టం సంభవించడంతో పాటు కొందరు ఆర్థికంగా నష్టపోయారు. ఆ తరువాత కరోనా తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకున్నారు. కరోనా వైరస్ డెల్టా, ఒమిక్రాన్ వేరియెంట్‌లుగా రూపాంతరం చెంది ప్రజలకు సోకడంతో నియంత్రించేందుకు ప్రభుత్వం, వైద్యశాఖ అధికారులు ఎంతో కృషి చేశారు. కోవాక్జిన్, కోవీషీల్డ్ వ్యాక్సిన్‌లను మూడు విడతలుగా పంపిణీ చేశారు. మొదటి, రెండవ విడతతో పాటు బూస్టర్ డోస్ పంపిణీ చేసి కరోనా సబ్‌వేరియంట్‌లను నియంత్రించారు. ప్రస్తుతం జెఎన్1 సబ్ వేరియెంట్ అని అధికారులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా కరోనా ఒమి క్రాన్ వేరియెంట్‌కు చెందిన జెఎన్1 సబ్ వేరియెంట్ వ్యాప్తి చెందడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రాష్ట్ర వైద్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు నియంత్రణ చర్యలు చేపట్టారు. అన్ని ఆసుపత్రులను సిద్దంగా ఉంచి కరోనా వేరియెంట్‌ను ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వేరియెంట్‌ను కట్టడి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించనున్నారు. మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు సిద్ధంగా ఉంచాలని ప్రభుత్వం ఆదేశించింది. సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ వేరియెంట్‌కు అంతగా భయపడాల్సిన అవసరం లేదని అధికారులు అంటున్నారు. పలు దేశాల్లో కేసులు పెరుగుతుండడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేస్తుంది. కరోనా పరీక్షలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన కిట్‌లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం నుండి టెస్టులు చేస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు చేయాలని వైద్యశాఖ అధికారులు నిర్ణయించారు. ఇళ్లలోనే ఐసోలేషన్‌లో ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. మాస్కులు ధరించాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు. తగిన జాగ్రత్తలు అవసరమని సూచిస్తున్నారు. ఈ వేరియెంట్ సోకితే గొంతు, తలనొప్పి, ముక్కు కారడం, జ్వరం వంటి లక్షణాలు ఉంటాయని, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుందని వైద్యశాఖ అధికారులు అంటున్నారు. రోజు రోజుకు కేసులు పెరగకుండా వైద్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం అవుతున్నారు. వేరియెంట్ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి పరీక్షలు చేస్తూ తీసుకోవాల్సిన జా గ్రత్తలను వివరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో కరోనా కలకలం ప్రజలను భయాందోళనకు గురి చేస్తుంది. రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు కూడా పడిపోతున్నాయి. దీంతో ఎంతో మంది జలుబు, దగ్గు, జ్వరం బారిన పడుతున్నారు. వచ్చే ఫిబ్రవరి వరకు చలి తీవ్రత ఉండనున్నందున ప్రజలు ఇబ్బందులు పడక తప్పదు. ఈ క్రమంలో తగిన జాగ్రత్తలు పాటిస్తే తప్ప జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం కరోనా వేరియెంట్ ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.

# పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలి









మొదటి పేజీ తురువాయి..

శాసనసభ ఎన్నికలకు రూపొందించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికలకు అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికను తయారు చేయాలని సిఈవో ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవలను ఓపివోలుగా వినియోగించుకునేందుకు తక్షణమే వారి డేటాను సేకరించాలని తెలిపారు. సెక్టోరల్ అధికారులను గుర్తించి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. ఇప్పటినుండే వీడియో సర్వేలెన్సు బృందాల గుర్తింపు, ఆయా సెగ్మెంట్ల వారిగా సహాయ వ్యయపరిశీలకుల నియామకం చేపట్టాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు, ఆయా పార్టీలు చేసే ఖర్చులకు సంబంధించి డిసెంబర్ 31 లోగా అన్ని పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా స్వీకరించిన పెండింగ్లో ఉన్న అన్ని ఫారాలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్బంగా సీఈవో పార్లమెంట్ ఎన్నికల రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర్, ఆర్డీవోలు నరసింహమూర్తి, రాజేశ్వర్, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## సెకండరీ గ్రేడ్ టీచర్ కోట శ్రీనివాస్ సస్పెన్షన్

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సెకండరీ గ్రేడ్ టీచర్ కోట శ్రీనివాస్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం మండలం నరసాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న కోట శ్రీనివాస్ విధులకు హాజరు కాకుండా వేరే ప్రైవేట్ వ్యక్తిని నియమించి, పాఠశాలకు గైర్హాజరు అయినట్లు గుర్తించామని అన్నారు. రామగుండం మండల విద్యా శాఖ అధికారి ఇచ్చిన రిపోర్టు ప్రకారం సెకండరీ గ్రేడ్ టీచర్ కోట శ్రీనివాస్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మాజీ జడ్పిటిసి, ఎంపిటిసి కోడి అంతయ్య ఔదార్యం

**- నిరుపేద కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త** గత కొన్ని రోజుల క్రితం మస్కట్‌లో గుండెపోటుతో మృతి చెందిన రామన్నపల్లె గ్రామానికి చెందిన సిలివేరి నాంపల్లి కుటుంబాన్ని మాజీ జడ్పిటిసి, ఎంపిటిసి కోడి అంతయ్య పరామర్శించి, 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కోడి అంతయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కెటిఆర్ దగ్గరికి విషయాన్ని తీసుకెళ్లి బాధిత కుటుంబాన్ని ఆదుకునే విధంగా చూస్తామని భరోసా కల్పించారు. సర్పంచ్ ఆత్మకూరి రంగయ్య, సీనియర్ నాయకులు జక్కుల శ్రీశైలం, ఆత్మకూరి ఎల్లయ్య, సిలివేరు రాజు, జూపల్లి శ్రీనివాస్, సంజీవ్, కొండికొప్పుల జగన్, జీవన్, సిలివేరి శ్రీనివాస్, కొలపురి సాయికృష్ణ, ఆత్మకూరి అనిల్, జంగా విజయ్ తదితరులున్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు

మొదటి పేజీ తురువాయి..



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణకు జాతీయ పసుపు బోర్డు, సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి ధర్మపురి అరవింద్ పార్లమెంట్‌లో బుధవారం జీరో అవర్‌లో మాట్లాడుతూ సర్, గత 9 సంవత్సరాలుగా ప్రధానిమోడీ నాయకత్వంలోని మా ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేసింది. గిరిజన మహిళా అధ్యక్షురాలిగా ఎంపికైనప్పటి నుంచి గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు, జన్‌జాతీయ గౌరవ్ దివాస్ వేడుకల వరకు ఈ ప్రయత్నాలే గిరిజన సమాజంలో గర్వాన్ని నింపాయి అన్నారు. సర్, ఈ జోక్యం ద్వారా మన దేశం యొక్క గొప్ప చరిత్రకు బంజారా కమ్యూనిటీ చేసిన కృషి, సహకారాన్ని గుర్తించాల్సిన అవసరం గురించి నేను ఇంటి దృష్టిని ఆకర్షించాలనుకుంటున్నాను. సంత్ సేవాలాల్ జి మహారాజ్ బంజారా సమాజంలో గొప్ప ఆధ్యాత్మిక నాయకుడిగా గౌరవించబడ్డారన్నారు. ఆధ్యాత్మికతకు అసమానమైన కృషిని కలిగి ఉన్నారు. భారతదేశం యొక్క చారిత్రక, సాంస్కృతిక అభివృద్ధి ముఖ్యంగా గిరిజన సమాజం, నేటి కాలంలో అతని బోధనలకు చాలా ప్రాముఖ్యత ఉంది. వృద్ధుల సంక్షేమం కోసం పని చేయడానికి, మహిళలను రక్షించడానికి, మన పర్యావరణాన్ని రక్షించడానికి అవి సమాజానికి మార్గనిర్దేశం చేస్తాయి. సార్, సంత్ సేవాలాల్ మహారాజ్‌కు గొప్ప అభిమానిగా, ఆయన జన్మదినమైన ఫిబ్రవరి 15ని జాతీయ సెలవుదినంగా, సేవాలాల్ జి మహారాజ్ బంజారా దినోత్సవంగా ప్రకటించాలని నేను ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నానన్నారు. 2023లో మొదటిసారిగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అతని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏడాది పొడవునా కార్యక్రమాలను నిర్వహించింది. అందువల్ల, ఇటువంటి చొరవ మన దేశానికి గిరిజన సమాజం యొక్క అమూల్యమైన సహకారాల గురించి, అవగాహనను పెంపొందించడమే కాకుండా, సంత్ సేవాలాల్ జీ మహారాజ్ వంటి గొప్ప ఆధ్యాత్మిక నాయకుల ప్రయత్నాలకు నివాళిగా కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## టెక్స్‌టైల్ పార్క్‌లో వడ్ల గోదాములను ఖాళీ చేయించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** టెక్స్‌టైల్ పార్కులో మూత పడ్డ పరిశ్రమలను యాజమానులు వడ్ల గోదాములుగా మార్చడం వలన టెక్స్‌లైట్ పార్కులోని పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యాలకు కూడా గురి కావడం జరుగుతుందని, వెంటనే వడ్ల గోదాములను ఖాళీ చేయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ టెక్స్‌టైల్ పార్క్ ఎడికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్కులో గత కొంత కాలంగా మూడ పడ్డ పరిశ్రమలలో యాజమానులు వడ్ల గోదాములకు కిరాయిలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దీంతో టెక్స్‌టైల్ పార్కులో నడుస్తున్న పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు అనేక ఇబ్బందులు ఎదురవ్వడమే కాకుండా అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుందని, వడ్ల గోదాములను ఖాళీ చేయించాలని ఆరు నెలల క్రితమే టెక్స్‌టైల్ పార్క్ ఎడికి వినతి అందించడం జరిగిందని అన్నారు. గోదాములను ఖాళీ చేయిస్తామని చెప్పి యాజమానులకు నోటీసులు కూడా పంపించడం జరిగిందని, అయినా కూడా ఇప్పటి వరకు యాజమానులు గోదాములను ఖాళీ చేయకపోగా, ఈ మధ్యనే ఇంకా కొన్ని పరిశ్రమలను గోదాములకు కిరాయికి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇదే విధంగా కొనసాగితే కొన్ని రోజుల్లో టెక్స్‌టైల్ పార్క్ వడ్ల గోదాములకు అడ్డాగాతయారవుతుందని అన్నారు. ఇప్పటికైనా ఎడి వెంటనే టెక్స్‌టైల్ పార్క్‌లో వడ్ల గోదాములను వెంటనే ఖాళీ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.



# శాశ్వత హక్కుల కోసం మా పోరాటం

**- ఎఐటియుసి సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్కె సమ్మయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణిలో శాశ్వత హక్కుల కోసమే మేము పోరాటం చేస్తున్నామని సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్కె సమ్మయ్య అన్నారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌భవన్‌లో ఎఐటియుసి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు, సౌకర్యాల కల్పన కోసం ఎంత వరకైనా వెళ్తామని అన్నారు. అలాగే స్వంత ఇంటి పథకం అమలు, అలవెన్సులపై ఇన్‌కంట్యాక్స్ రిఫండ్ ఇప్పించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో మన గుర్తింపు సంఘం యూనియన్ ఒక పక్కన, అధికార పార్టీ, అవకాశ వాద యూనియన్‌లు మరో పక్కన పోటీలో ఉన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఈ సారి ఎఐటియుసికి అవకాశం కల్పించి, ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కె.రాజారత్నం, జిగురు రవీందర్, అన్నారావు, బుర్ర తిరుపతి, వెంకటేశ్వర్లు, మహేందర్, సంపత్, రాజు, అంజి, విజయ్, పోషన్న, నసీమొద్దిన్ ఖాన్, మహేందర్, ఇమ్రాన్ పాషా తదితరులున్నారు.




## కాగడా గుర్తుకు ఓటువేసి సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను ఆశీర్వదించండి

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.



ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను గుర్తింపు సంఘంగా ఆశీర్వదించాలని యూనియన్ బిఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి జె.రాంమోహన్, యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కార్మికులను కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిలో బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. 11వ వేజ్‌బోర్డు ఒప్పందం బిఎంఎస్ ఎంతో కీలక పాత్ర పోషించిందని అన్నారు. సిఎంపిఎఫ్ భవిష్యత్‌లో జరిగిన కుంభ కోణంపై విచారణ జరిపించి, భవిష్య నిధిని తిరిగి సిఎంపిఎఫ్ ట్రస్టీకి జమా చేసేందుకు కృషి చేస్తుందని, సిఎంపిఎఫ్ భవిష్యత్ నిధి అవినీతికి తావు లేకుండా ఉండేందుకు డిజిటల్ ఆన్‌లైన్ పద్ధతికి బిఎంఎస్ కృషి ఫలితంగా త్వరలోనే అందుబాటులోకి రానుందని, మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం బిఎంఎస్ పోరాటం కార్మికుల పక్షాన చేస్తుందని అన్నారు. సింగరేణి పరిశ్రమలో అవినీతిపై విచారణ సంస్థల ద్వారా విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు మంద రమాకాంత్, పులి రాజారెడ్డి, ఆకుల హరీశ్, సాయవేణి సతీష్, వై.సారంగపాణి, మాదాసు రవీందర్, పెంచాల వెంకటస్వామి, బోడకుంట రాజేశం, ఎల్లావుల కోటయ్య, ముస్కుల భాస్కర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, మహాత్మ లింగయ్య, పోరండ్ల వెంకటేశం, తుమ్మ గట్టయ్య, గరిక నరసింహులు, ఎడ్ల వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులున్నారు.

## మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నేత

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఘన విజయం సాధించాలని మొక్కుకున్న మొక్కు ఫలించి, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు కటుకం ధనుంజయ్ దంపతులు బుధవారం మొక్కు తీర్చుకున్నారు. స్థానిక రాంమందిర్ ఏరియాలోని కోదండ రామాలయంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కటుకం ధనుంజయ్ ప్రియాంక దంపతులు 10,016 టెంకాయలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జువ్వాడి వెంకటేశ్వర్ రావు, బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, బోయిని మల్లేష్ యాదవ్, బజ్జూ కుమార్, హమీద్, నజీమ్, కారం వినయ్, గడ్డం శ్రీను, బేబీ శ్రీను, రేడియం శ్రీను, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

తిమ్మాపూర్ యంపీడీఓ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ కే.కనుకయ్య ఆధ్వర్యంలో బిఎల్ఓస్,బిఎల్ఓ సూపర్‌వైజర్‌లకు ప్రత్యేక సమ్మరీ రివిజన్ 2024 గురించి ఒక్కరోజు శిక్షణ ఇచ్చినట్లుగా తహసీల్దార్‌తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరు జాబితాలో తమపేరు నమోదూ చేసుకోవాలని,మరణించిన వారిని జాబితా తొలగించాలని తప్పులు లేని ఓటరుజాబితాను తయారు చేయాలని కోరారు బిఎల్ఓలకు,బిఎల్ఓసూపర్ వైజర్లకు ఓటర్ జాబితా ఫారం 6,7,8 లపై శిక్షణ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రెనర్స్‌గా టీ.అమరేందర్ రెడ్డి,యం.తిరుపతి రెడ్డి,గిర్దావరన అక్బర్ హుస్సేన్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీ 2 ఏరియాలో ఉత్తమ గృహాల ఎంపిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆర్జీ 2 యైటింక్లయిన్‌కాలనీలోని ఉత్తమ పర్యావరణ హిత గృహాల పోటీలను పురస్కరించుకొని సింగరేణి ఉద్యోగులు నివసించే గృహాలను, వారు పెంచుకునే మొక్కలను, ఇంటి పరిసరాలు, వాతావరణం, అలంకరించుకున్న విధానాలను ఎంపిక కమిటీ సభ్యులు పరిశీలించారు. గృహ శోభ పోటీలలో ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, వారిలో ఎంపికైన గృహస్థులకు సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మహిళలకు దీపాలంకరణతో కూడిన రంగవల్లుల పోటీలు

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జిఎం కాలనీ క్రీడా మైదానంలో మహిళలకు దీపాలంకరణతో కూడిన రంగవల్లుల ముగ్గుల పోటీలను బుధవారం నిర్వహించారు. మహిళలను ప్రోత్సహించేందుకు మహిళలకు దీపాలంకరణతో కూడిన రంగవల్లుల ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పోటీల్లో పాల్గొనే విజేతలైన వారికి ఈ నెల 23న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలక లక్ష్మి శ్రీనివాస్, మమతా, శిరీష, సుజాత, రమ, కవిత, సంక్షేమాధికారి హనుమంత రావు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### కొత్తపల్లిలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ ఆరు కేజీల గంజాయి

జమ్మికుంట, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం తనిఖీలలో ఆరు కిలోల గంజాయి పట్టుబడింది. టాస్క్‌ఫోర్స్ సిఐ కె. నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పందంగా కనిపించిన మహిళను తనిఖీ చేయగా 243 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు ఆయన తెలిపారు. ఆ మహిళను విచారించగా కొత్తపల్లికి చెందిన మరో మహిళ వద్ద నుండి గంజాయిని సేకరించినట్లు ఆమె టాస్క్ ఫోర్స్ పోలీసులకు తెలిపింది. కొత్తపల్లిలోని మహిళా ఇంటికి వెళ్ళి ఆమె ఇంటిలో తనిఖీ చేయగా 6 కిలోల పైన గంజాయి లభ్యమైందని తెలిపారు. ఈ ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు వారు తెలిపారు. దొరికిన గంజాయి విలువ సుమారు రూ. ఒక లక్ష 75వేలు ఉంటుందని టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ సిఐ కె. నాగేశ్వర్ రావు తెలిపారు. మహిళలను అదుపులోకి తీసుకుని పట్టుబడ్డ ఆరు కేజీల 366 గ్రాముల గంజాయి, వారి సెల్‌ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో ఎస్ఐ ఎన్. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ మోసిన్, కానిస్టేబుల్స్ కుమార్, కమలాకర్, కాసింబి, ఎక్సైజ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.. కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని చల్లూరు, కోర్కల్ గ్రామాల మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పై గ్రామాల నుండి మూడు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించగా ఇసుక యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నరెండ్ల గంగాధర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.గంగాధర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా,వెనుక వైపు నుండి ఆటో ట్రాలీ ఢీకొట్టడంతో వాహనంపై నుండి కింద పడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు గమనించి వెంటనే 108 వాహనానికి సమాచారం ఇవ్వగా,వాహనంలో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

**జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతిహై స్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 9వ తరగతి విద్యార్థులు నవంబర్ 3వ తేదినా 8 ఇంక్లైన్ కాలనీ,గోదావరిఖనిలో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి సేస్టో బాల్ ఎంపిక పోటీలలో పాల్గొని ప్రతిభ చూపి ఈనెల 15 నుండి 18 వరకు పంజాబ్‌లోని దూరి జిల్లాలో జరిగిన 2వ సబ్ జూనియర్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్న భానువర్ష,మధుకీర్తన ప్రీతం కృష్ణ విద్యార్థు లను,ప్రోత్స హించిన పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావును ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ అబ్బాయిలతో పాటు అమ్మాయిలు కూడా జాతీయస్థాయిలో రాణించడం జగిత్యాల జిల్లాకు గర్వకారణం అని అన్నారు.అదే విధంగా విద్యతో పాటు క్రీడలలో విద్యార్థులను చైతన్యవంతులను చేస్తూ,జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్న జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రఘువరన్,జెడ్పిటిసి నాగం భూమయ్య,పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు,అజిత,రజిత,పిఈటిలు గౌతమ్, సుభాష్,నిఖిల్ పాల్గొన్నారు.

## నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియుసిని గెలిపించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈ నెల 27న 7వ సారి సింగరేణిలో జరిగే గుర్తింపు ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసిని గెలిపించాలని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య కోరారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి మైన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఎఐటియుసి యూనియన్ ఒక పక్కన, అధికార పార్టీ, అవకాశవాద యూనియన్ ఒక పక్కన పోటీలో ఉన్న విషయాన్ని గుర్తించాలని, కార్మిక వర్గం ఎఐటియుసిని గెలిపించాలని, స్వంత ఇంటి పథకం అమలు కావాలన్న, పెర్క్స్‌పై ఇన్‌కంట్యాక్స్ రిఫండ్ ఇప్పించే ఎఐటియుసిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజారత్నం, జిగురు రవీందర్, అన్నా రావు, వెంకటేశ్వర్లు, మహేందర్, సంపత్, రాజు, అంజి, వినయ్, పోషన్న, సనీమోద్దిన్ ఖాన్, మహేందర్, ఇమ్రాన్ పాషా, ఆంజనేయులు, రాజశేఖర్, రమేష్‌బాబు, ప్రకాష్ తదితరులున్నారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





అధికారులు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ రాజ్ ఈఈ,డిఈ,ఎఈలతో సమీక్ష సమావేశం నిర్వహించిన జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా జెడ్పిచైర్మన్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పనులు పూర్తిచేసి,ఎలాంటి అక్రమాలను తావులేకుండా ఉండాలని వారికి సూచించారు.ప్రతి పనిలో నాణ్యతను పంచాయతీ రాజ్ డిఈ,ఎఈలు స్వయంగా వెళ్లి పరిశీలించాలని అన్నారు.పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా జనవరి చివరిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.నాణ్యతకు మారుపేరుగా జగిత్యాల పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం పని చేయాలని వారికి సూచించారు.ఈ సమావేశంలో జెడ్పి సిఈవో రఘువరన్,పంచాయతీ రాజ్ ఈఈ రెహ్మాన్,డిఈ,ఎఈలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ బకాయిలు చెల్లించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ఉద్యోగ, ఉపాధ్యాయులకు ధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని టీఆర్టీఎఫ్ రాష్ట్ర అదనపు కార్యదర్శి గంగుల రణధీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 3డీఏలు, పీఆర్సీ బకాయిలు, ఇఎల్‌సీ సరెండర్, జీపీశ్రీప్ పార్ట్ ఫైనల్, మెడికల్ రియంబర్స్‌మెంట్ చెల్లించేందుకు ప్రభుత్వం చొరువ చూపాలన్నారు. నూతన ప్రభుత్వంలోనైనా ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు తాడూరి సతీష్‌గౌడ్, రాజ్‌కుమార్, పవన్‌కుమార్, లక్ష్మీకాంతం, మూర్తి భూమేశ్వర్, రాంప్రసాద్, సత్యనారాయణ, రాజగంగారాం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పర్యావరణ పరిరక్షణ ముగింపు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో జాతీయ పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలు ముగింపు స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించారు. డిసెంబర్ 14నుండి 20వ తేది వరకు పాఠశాలలో పరిరక్షణ దినోత్సవాలు నిర్వహించగా, ఈ నెల 20న 6నుండి 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గుల పోటీలు, గోరింటాక్, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సాంప్రదాయేతర ఇందర వనరులు ఉపయోగించి వాహనదారులు, సోఆలార్ వాటర్ హీటర్, సౌర విద్యుత్ కలిగి శివసాయి ఆస్పత్రి డాక్టర్ బోగ శంకర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆర్ఈడీసీఓ డిపో మేనేజర్ పరమాచారి ఏడీ లక్ష్మీకాంతం విద్యార్థులకు సోలార్ విన్యసమును తిలకించి అభినందించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, ఎనర్జీ కోఆర్డినేటర్ వివేకానంద, ఉపాధ్యాయులు నాగరాజు, క్రిష్ణమోహన్, లక్ష్మీనారాయణ, మోహన్‌ప్రసాద్, లక్ష్మీక్రిష్టయ్య, వేణు, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌కు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఎన్నికైన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కాంగ్రెస్ సీనియర్ జువ్వాడి కృష్ణారావు బుగ్గారం మండల కేంద్రంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు నయీం, నర్సయ్య, మహిపాల్‌రెడ్డిలున్నారు.

## ఓటర్ జాబితా సవరణపై బీఎల్‌ఓలకు శిక్షణ

రాయికల్, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితా సవరణపై బీఎల్ఓలకు, సూపర్‌వైజర్‌లకు శిక్షణ తరగతులు బుధవారం నిర్వహంచారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ కడకుంట్ల అభయ్‌రాజ్, మాచర్ల మహేష్‌లు మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులది కీలకపాత్రయన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి జనవరి 1నుండి 18సంవత్సరాలు నిండిన వారికిఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. తప్పులు లేకుండా ఓటరు జాబితాను రూపొందించి యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. శాసన సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి, మండల రెవెన్యూ అధికారి ఖయ్యూంలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కాంతయ్య, పద్మయ్య, సీనియర్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కార్మిక సంఘాలకు ఓటు అడిగే హక్కు లేదు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

జాతీయ కార్మిక సంఘాలకు సింగరేణి కార్మిక వర్గాన్ని ఓటు అడిగే హక్కు లేదని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. వకీలుపల్లి గని ఫ్రి షిఫ్ట్‌లో టిబిజికెఎస్ గేట్ మీటింగ్ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత గుర్తింపు కార్మిక సంఘాలుగా సింరగేణి కార్మిక వర్గానికి ఎన్నో హక్కులు పోగొట్టిన జాతీయ కార్మిక సంఘాలకు కార్మిక వర్గాని ్న ఓటు అడిగే హక్కు ఎక్కడిదని అన్నారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ సింగరేణిలో వేగవంతంగా అమలు జరిగి ఎన్నో గనులు, డిపార్ట్‌మెంట్‌లు మూతపడటం జరిగిందని అన్నారు. టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా గెలిచిన తర్వాత మాత్రమే ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా 60కి పైగా హక్కులను సాధించాలని, కోల్ ఇండియాలో లేని 18 రకాల హక్కులను కార్మిక వర్గానికి ఇచ్చిన చరిత్ర టిబిజికెఎస్‌దని అన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో టిబిజికెఎస్‌ను కార్మిక వర్గం మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, సంపత్ రెడ్డి, హరి ప్రసాద్, శ్రీకాంత్, శ్రీధర్, సంపత్, మురళీ, సాగర్, మనోజ్, రమేష్, అరుణ్ తదితరులున్నారు.

# ఎంపిల తీరుకు నిరసనగా నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపిన భారత్ సురక్ష సమితి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భారత్ సురక్ష సమితి నాయకులు విపక్షాల తీరుపై నిరసనగా తహశీల్ చౌరస్తా వద్ద నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు.భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ దేశాన్ని చిరకాలం పాటు పాలించిన పార్టీ రాజ్యసభ చైర్మన్ వ్యవస్థను ఇంత దారుణంగా అవమానించడం సిగ్గుచేటు.విపక్ష సభ్యులు తమ ప్రవర్తనతో ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగ వ్యవస్థలను దారుణంగా హేళన చేశారని మండిపడ్డారు.ఈ చర్యతో విపక్ష ఇండియా కూటమి సంస్కారరాహిత్యం అట్టడుగుకు దిగజారిందన్నారు.ప్రజాస్వామిక విలువల పరిరక్షకుడినని చెప్పుకునే రాహుల్ తీరు ప్రజాస్వామ్యానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలకు,దేశానికి సిగ్గుచేటంటూ అని ఆక్షేపిం చారు.భారత్ ఉప రాష్ట్రపతి,రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధన్ఖడ్‌ను అవమానించిన త్రుణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిపై చర్యలు తీసుకోవాలని భారత్ సురక్ష సమితి సభ్యులు డిమాండ్ చేశారు.తృణమూల్ ఎంపి ఉపరాష్ట్రపతిని అవమానించడాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతు న్నామని అన్నారు. రాజ్యసభలో ఎంపిలు అనుచితంగా ప్రవర్తించడం వల్లే రాజ్యసభ నుండి సస్పెండ్ చేశారన్నారు.రాజ్యసభ చైర్మన్ ఆదేశాలను పాటించకుండా ఉపరాష్ట్రపతి నడిచే తీరును అపహాస్యం చేస్తూ బాధ్యతగల ఎంపి అవమానించడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కడమేనని అన్నారు. పార్లమెంటుపై,ప్రజాస్వామ్యంపై గౌరవం లేని ఎంపిలను శాశ్వతంగా అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,గాధాను భూమయ్య,బశెట్టి దుబ్బరాజం, నారేందుల శ్రీనివాస్,వేముల పోచమల్లు,ఎడమల వెంకన్న,వేముల దేవరాజం,కస్తూరి లక్ష్మారెడ్డి, బొండుకురి శ్రీనివాస్, సంపత్‌రావు,కొత్తకొండ బాలన్న,భోగ దేవన్న,సిరిపురం గంగారాం, నరేంద్ర,శీల గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు శస్త్ర చికిత్స నిమిత్తం రక్తదానం చేసిన యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన నక్క లక్ష్మి అనే మహిళ గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా వైద్యులు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని తెలుపడంతో కుటుంబ సభ్యులు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు దూడం రామాంజనేయులును సంప్రదించారు. ఈ మేరకు ఆయన మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన బాలేరాజు అనే యువకుడిని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరడంతో స్పందించిన బాలేరాజు జగిత్యాల ఆసుపత్రికి వెళ్ళి మహిళకు రక్తదానం చేసి ఆదుకున్నట్లు రామాంజనేయులు తెలిపారు.

## ఎన్పీడీసిఎల్ సిఎండిని కలిసిన ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్

మల్యాల, ప్రభాత వార్త:



నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్పీడీసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డిని బుధవారం తెలంగాణ స్టేట్ ఇన్డిపెండెంట్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కంపెనీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ విద్యుత్ భవన్ లో సిఎండీని మర్యాదపూర్వకంగా కలిసి కంపెనీ పరిధిలోని ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాండ్ల ఆంజనేయులు, కార్యదర్శి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట రాజు, వరంగల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, పూర్ణచారి, కోశాధికారి రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుని పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పునగుర్తి మధునయ్య ఇటీవల కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతుండగా, ఆయనను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బుధవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు అబోజు అశోక్, బైరి రాజు, అడవి శ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వీరగోని అంజి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, తోడేటి శశి కుమార్ తదితరులున్నారు.

## బిఎల్ఓ లకు అవగాహన సదస్సు

- 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి
- ఆర్డీవో

ఓదెల, ప్రభాత వార్త:



18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డివో సిహెచ్ మధు మోహన్ తెలిపారు. ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఆర్డివో సిహెచ్ మధు మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 1 జనవరి 2024 వరకు 18 సంవత్సరాముల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు ఓటు నమోదు చేసుకోవాలని, పెళ్ళి అయిన వారి ఓటు ట్రాన్స్ ఫర్ చేయబడునని, మరణించిన వారి పేరును ఓటర్ లిస్టులో నుండి తొలగించబడతాయని, ఓటు హక్కుకు ఉన్న ప్రాముఖ్యతను అలాగే ఓటు నమోదు చేసుకుని దానిపై బిఎల్ఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి. యాకన్న, పెద్దపల్లి తహశీల్దార్ రాజ్ కుమార్, ఇంచార్జీలుగా డిప్యూటి తహశీల్దార్ లు ధీరజ్, రాములు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ వైశాలి, సిబ్బంది, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్ తొలగింపు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 24/ఏ లో అక్రమ లే అవుట్ వెలిసింది. కనగర్తి గ్రామ పంచాయితీ కార్యదర్శి ముత్యాల సందీప్ గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బందితో కలిసి అక్రమ లే అవుట్ కు చేరుకుని ప్లాటుగా విభజించిన సరిహద్దు రాళ్ళను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ మాట్లాడుతూ... జీవో ఎంఎస్ నెంబర్ 67 పిఆర్ అండ్ ఆర్డి సెక్షన్ 114ను ఉల్లంఘించినందువల్ల సరిహద్దు రాళ్ళను తొలగించామని అన్నారు. నూతన లే అవుట్ అదే విధంగా నూతన భవన నిర్మాణాలకు జీవోఎంఎస్ నెం: 67, గ్రామ పంచాయతీ చట్టం 2018 ఇతర నిబంధన ప్రకారం ముందుగా అనుమతి పొందాలని సూచించారు.



# జగిత్యాల వార్త

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ కూడలి వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ,ప్రమాదాల నియంత్రణ కోసం అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొంటూ,ఇకనైనా అధికారులు స్పందించాలని స్థానిక బిజెపి నాయకులు బుధవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కూడలి వద్ద స్పీడ్ బ్రేకర్లు,సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని,అధికారులకు చాలాసార్లు విజ్ఞప్తి చేశామని అయినప్పటికీ వారు స్పందించడం లేదని ఆరోపించారు. అధికారులు,ప్రజాప్రతినిధులు దీనిపై స్పందించకపోవడంతో అంబేద్కర్‌కు వినతిపత్రం అందించామని,ఇకనైనా స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బెజ్జారపు లవన్,సంగెపు గంగారాం,పిల్లి శ్రీనివాస్,మద్దిపెల్లి సత్యం,ఆకుల శ్రీనివాస్,గాజు భాస్కర్,వల్లెర్ల సురేందర్,పానుగంటి రవి,శ్రీనివాస్,సత్యనారాయణ,రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త



మండల పరిధిలోని శ్రీనివాస్‌నగర్ మాజీ సర్పంచ్ ఎరుకల భాగ్యశ్రీనివాస్‌గౌడ్ కూతురు తేజస్వినిరాకేష్‌గౌడ్ వివాహం కేసీఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరుగగా, వివాహ వేడుకల్లో కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్, పిండి సందీప్, సిరిశెట్టి రాజేందర్, నరసింహారెడ్డి, ధర్మేందర్, లింగమూర్తి నాయకులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరు ఎడమ కాలువ నీరు విడుదల

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రబీ సీజన్ సాగునీటికై గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ఎడమ కాలువ నీటిని బుధవారం ఇరిగేషన్ అధికారులు విడుదల చేశారు. ప్రాజెక్టు పరిధిలో ప్రధానంగా కుడి, ఎడమ కాలువలుండగా మొదట ఎడమ కాలువ నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఇఇ అమరేందర్, డీఇ నర్సింగ్, గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజులతో పాటు పలువురు ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం ప్రవేశపెట్టిన శ్వేత పత్రం చూసి టిఆర్ఎస్ నాయకులు సిగ్గుపడాలి

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపట్టిన శ్వేతపత్రం చూసి టిఆర్‌స్ నాయకులు సిగ్గు పడాలని ఇకనైనా ప్రజల నుండి దోచుకున్న సోమ్మును, కబ్జా చేసిన భూమిని ప్రజలకు తిరిగి ఇచ్చేయాలని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మిగులు బడ్జెట్ వచ్చిన రాష్ట్రాన్ని ఆరు లక్షల 71వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా తయారు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను నిండా ముంచి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారాని దుయ్యబట్టారు. కోరుట్ల నియోకవర్గంలో కా ంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సి ంగరావు, కృష్ణారావుల నేతృత్వంలో ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు అమలవు తున్నాయని త్వరలోనే మిగతా నాలుగు హామీలు అమలవుతాయని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూదరి రాముగౌడ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అందె మారుతి, పట్టణ ప్రధాన కార్యదర్శి రా ంప్రసాద్, మైనార్టీ నాయకుడు ఎంఎ ముఖీం, దుర్గం శేఖర్, ఇల్లెందుల రమేష్, గోపిడి అక్కపెల్లి, బర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన జువ్వాడి

మల్లాపూర్ – ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన కొండవత్తిని బసవరాజం బుధవారం మృతి చెందగా ఆయన పార్థివదేహాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సందర్శించి మృతదేహానికి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.అలాగే అదే గ్రామానికి చెందిన అబ్బూరి రాజలింగం తల్లి మంద నర్స య్య, అందె చిన్నగంగరాములు ఇటీవల మృతి చెందగా వారి ఇళ్ళకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట సర్పంచ్ కడకుంట్ల సాయి, కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి రాజరెడ్డి, కొత్తపెల్లి రాజేంధర్, యువజన కాంగ్రెస్ నాయకులు బాలసాని, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చెల్మడ

రుదర్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలను బుధవారం చల్మెడ లక్ష్మీనరంహరావు, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన మోతె గంగాధర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా వారి కుటుంబాన్ని, గ్రామానికి చెందిన శంకర్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాలను చల్మెడ లక్ష్మీనరంహరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చెర్మన్ జలగం కిషన్‌రావు, నాయకులు గంగం మహేష్, కేసీరెడ్డి నర్స రెడ్డి, బాబా, దేవేంధర్, గణేష్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం సవరించాలని వినతి పత్రం

శంకరపట్నం, ప్రభాత వార్త:



ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు మహాలక్ష్మి పథకం మహిళల ఉచిత ప్రయాణం సవరించాలని ధర్మసమాజ్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ బాధ్యులు రాజేంద్ర ప్రసాద్, నాయకులు ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేదల మహిళలకు, అదే విధంగా రేషన్ కార్డు కలిగి ఉన్న పురుషులకు కూడా ఉచిత ప్రయాణాన్ని కలిగించాలని, లక్ష రూపాయలు జీతం కలిగిన మహిళలకు ఈ పథకం నుండి మినహాయించాలని దాని ద్వారా ఆర్టీసికి కొంత నష్ట తీవ్రత తగ్గుతుందని, అదే విధంగా ఆటో డ్రైవర్లకు ప్రతినెల 3వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శంకరపట్నం మండల కమిటి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. మండల కమిటి బాధ్యులు శ్రీకాంత్, శ్రీనివాస్, అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



మెట్‌పల్లి న్యాయవాదులకు సంబంధించిన 2024 సంవత్సరపు డైరీలను మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మెట్‌పల్లి బార్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ డైరీలో సివిల్, క్రిమినల్ సెక్షన్ల గురించి, సివిల్ కేసులకు సంబంధించిన కోర్టు ఫీజులు, జగిత్యాల జిల్లాకు చెందిన న్యాయవాదుల పేర్లు పొందుపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒజ్జల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, సీనియర్ న్యాయవాదులు వెంకటనర్స య్య, బక్కూరి రమేష్, రామ్‌రెడ్డి, నల్ల రాజేంధర్, రాందాస్, మహేష్, రాజేశ్వర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్లలో ఇసుక డంప్‌ల సీజ్

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో 20 అక్రమ ఇసుక డంప్‌లను బుధవారం సీజ్ చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. వెల్లుల్లలో ఇసుక అక్రమ నిల్వలు ఉన్నాయనే సమాచారం మేరకు ఎఎస్సై అన్వర్‌బేగ్ ఇసుక డంప్‌లను గుర్తించి రెవెన్యూ అధికారులకు అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## నారు సంరక్షణ యాజమాన్య పద్ధతులపై అవగాహన

మల్లాపూర్ – ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో వరినారు, ఆవాలు, మొక్కజొన్న పంటలను వ్యవసాయాధికారి లావణ్య బుధవారం పరిశీలించారు. ఈ మేరకు వ్యవసాయాధికారి లావణ్య మాట్లాడుతూ చలి ప్రభావం వల్ల వరి నారు సరిగా ఎదగక ఆకులు చిన్నవిగా పసుపు రంగులోకి మారుతూ ఉంటాయన్నారు. వరి నారు సంరక్షించుకోవడానికి చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను గురించి వివరిస్తూ రాత్రిపూట నారుమడి నుండి చల్లని నీరు తీసివేసి ఉదయం పూట వెచ్చని నీటిని పెడుతూ ఉండాలన్నారు. జింకులోప నివారణకు రెండు గ్రాముల జింక్ సల్ఫేట్‌ను ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. నారుముడి చనిపోతున్నట్లుగా అనిపిస్తే కార్బండజైమ్, మంకోజెబ్ అనే మిశ్రమ మందును రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శ

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను బుధవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సి ంగరావు పరామర్శించారు. అలాగే రెండు రోజుల క్రితం ఉరి వేసుకుని మృతి చెందిన పున్నాం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. చిన్న బిడ్డకు ఆపరేషన్ నిమిత్తం ఏమైనా అవసరాలు ఉంటే సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ భూస రాజేశ్వర్, జాన శంకర్, ఒల్లాడపు దేవన్న, కంతం ప్రభాకర్, దుద్దుల లింగన్న, జరుపుల ప్రభాకర్, బొండ్ల రాజరెడ్డి, అమ్మక్కపేట వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు కవుల రచయితల చిత్రపటాలు పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండం వడుకాపూర్ గ్రామంలో బుధవారం రోజున ప్రభుత్వ పాఠశాలలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత మనోహర్‌రెడ్డి సహకారంతో తెలుగు కవుల రచయితల చిత్ర పటాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మందపల్లి కుమారస్వామిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థినీ,విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనం గురించి తెలుగు భాషను కాపాడుకోవాల్సి న అవశ్యకత గురించి సూచనలు,సలహాలు అందించారు. విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా క్రమశిక్షణతో మంచి మార్గంలో నడుచుకుంటూ సమాజంలో తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు దూస రమేష్ ఇతిహాస సంబంధ చిన్న కథలు చెప్పి అందరిని ఆకట్టుకున్నారు. సున్నపురాళ్ల షణ్ముఖ హరిత పబ్లికేషన్స్ రూపొందించిన ఈ చిత్రపటాలను విద్యార్థులందరికి పంపిణీ చేయడం జరిగింది. వేల్పుల రామ్మూర్తి యాదవ్ జన్మదినం శుభ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులకు అరటిపండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. కరుణాకర్,మొగురం వెంకట స్వామి,హైస్కూల్ చైర్మన్ మోదనుపల్లి స్వామి, అట్ల సంతోష్, అబ్బోజు రామకృష్ణ,పాలకుర్తి సంపత్,ఆత్మీయ అతిథి వేల్పుల రామ్మూర్తి యా దవ్, ఉపాధ్యా యులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి ప్రభుత్వ విద్య వ్యతిరేక విధానాలపై పోరాడుతాం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్
- ఘనంగా జిల్లా మూడవ మహాసభలు ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిజెపి ప్రభుత్వ విద్య వ్యతిరేక విధానాలపై పోరాడాలని భారత విద్యార్థి సంఘం (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీ కాంత్ పిలుపునిచ్చారు. పెద్దపల్లిలోని సిరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా మూడవ మహాసభల ప్రారంభం సందర్భంగా స్వతంత్రం, ప్రజా స్వామ్యం, సోషలిజం జెండాను జిల్లా అధ్య క్షుడు జిల్లెల్ల ప్రశాంత్ ఆవి ష్కరించారు. అనం తరం ప్రారంభ సభను తిప్పరపు సురేష్, కెవిపిఎస్ తె లంగాణ రాష్ట్ర సహా య కార్యదర్శి మాట్లా డుతూ బిజెపి ప్రభు త్వం ఎన్నికల హామీ లను అమలు చేయ డం విఫలం చెందిందని అన్నారు. దేశానికి ప్రధాని పదవీలో ఉన్న మోడీ సొంత రాష్ట్రంలో పన్నెండు వేల స్కూళ్లకు కేవలం ఒక్కరు, ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. బడ్జెట్‌లో విద్యా కోసం వెచ్చించిన నిధులు కేవలం ఉద్యోగుల జీత భత్యాలకే సరిపోతున్నాయని, విద్యాలయాలకు సరిపడా నిధులటు మంజూరు చేయని ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం బడుగు, బలహీన వర్గాలను దూరం చేసే విధంగా ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానంను వ్యతిరేకిస్తూ జనవరి 21న ఢిల్లీకి పార్లమెంట్ మార్చ్ చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి దిలీప్ తదితరులున్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో భగవద్గీత పఠన పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ పెద్దపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గీతా జయంతి మహోత్సవం 2023లో భాగంగా పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో శ్రీమద్భగవద్గీత కంఠస్థ (పఠన) పోటీలలో 3వ అధ్యాయం కర్మ యోగం అనే అంశంలో నిర్వహించారు. ఈ పోటీలలో సుమారుగా 60 మందికి పైగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పలు భగవద్గీత శ్లోకాలను పఠించి వీక్షకులను భక్తి పారవశ్యంలో తరింపజేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ ధర్మం పట్ల, భగవద్గీత పట్ల పిల్లలకు అవగాహన కల్పించి, వారితో శ్లోకాలను కంఠస్థం చేయించడం వలన పిల్లల్లో పఠనాసక్తి, జ్ఞాపకశక్తిని పెంపొందించేలా తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహిస్తున్న ఈ పోటీలు అభినందనీయని అన్నారు. ఈపోటీ లలో జూనియర్ కె.సోహల్య ప్రథమ, ఆర్.దివిజ ద్వితీయ, కె.సహల తృతీయ బహుమతి, సీనియర్ విభాగంలో కె.సహస్ర ప్రథమ, పి.అభిరామ్ ద్వితీయ, జి.సాయిదుర్గ హర్షిని తృతీయ బహుమతి, ఎన్.హాస్య, కె.సిరిలు ప్రత్యేక బహుమతులు సాధించినట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, టిటిడి ప్రోగ్రామ్ అసిస్టెంట్ రాంరెడ్డి, కృష్ణమూర్తి, టిటిడి ధర్మాచార్యులు నరెడ్ల సదయ్య, రాంమోహన్ రావు, అంజలి పాల్గొన్నారు.



## ఎన్నికలు పెట్టాలనే వారికి సింగరేణి భవన్‌లో మంతనాలెందుకు

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.

సింగరేణిలో ఎన్నికలు పెట్టాలనే వారికి సింగరేణి భవన్‌లో మంతనాలెందుకని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు ప్రశ్నించారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ, ఓసిపి 5లో జరిగే గేట్ మీటింగ్‌లో బుధవారం వారు మాట్లాడారు. సింగరేణిలో కొన్ని యూనియన్‌లు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ యాజమాన్యంకు, ప్రభుత్వంకు సహకరిస్తూ ఈ నెల 27న జరిగే ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, వారు కార్మికుల పక్షమా, లేక కంపెనీ పక్షమా అని ప్రశ్నించారు. అన్ని యూనియన్‌లు సమానమంటూనే అమలు పరచకపోవడం వల్ల ఎఐటియుసి ఒంటరిగా న్యాయ పోరాటం చేయాల్సి వచ్చిందని, ఇప్పుడు హైకోర్టు తీర్పుకు కూడా గండి కొట్టే ప్రయత్నాలు జరగడాన్ని వారు ఖండించారు. ఈ సమావేశంలో నాయకులు గౌతం గోవర్ధన్, సంకె అశోక్, మాదన మహేష్, కన్నం లక్ష్మినారాయణ, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, నాగేందర్, ప్రభుదాస్, పర్లపల్లి రామస్వామి, సోహెల్, ఏలేశ్వరం సత్యనారాయణ, సుధాకర్, తిరుపతి, చీకటి అంజయ్య, కారంపూడి వెంకన్న, గొడిశెల నరేష్, ఎం.ఎ.గౌస్, శనిగల శ్రీనివాస్ తదితరులున్నారు.



## రామగుండం మేయర్ రాజీనామా చేసే వరకు పోరాటం

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం మేయర్ రాజీనామా చేసే వరకు తెలంగాణ లేబర్ పార్టీ పోరాటం చేస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడంతో పరోక్షంగా ఆంధ్ర పెత్తనం తొలగిపోయిందని అన్నారు. మేయర్‌గా బంగి అనిల్ కుమార్, రామగుండం కార్పొరేషన్‌ను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా ఉందని అన్నారు. హాలో రామగుండం సంబంధించి టిఎంఎఫ్‌టి నిధులతోపాటు సిఎస్ఆర్ నిధుల వినియోగంపై సిబిసిఐడి చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నిధులపై మేయర్‌కు చిత్తశుద్ధి ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా మేయర్ స్పందించి తనకు తాను రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. విలేకరుల సమావేశంలో నాయకులు అఖిల్ వర్మ, జక్కం కవిత, పొన్నం రజిత తదితరులున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలకు సిద్ధార్థ విద్యార్థుల ఎంపిక

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః



కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైసూల్క్ విద్యార్థిని బాలికల విభాగంలో సేహ్నా ఎంపియ్యనట్లు పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ తెలిపారు. అండర్ 17 కబడ్డి పోటిలకు సేహ్నాను ఎంపికయినందున కరస్పాండెంట్ సంతోష్ అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విద్యార్థులు జిల్లా స్థాయి, రాష్ట్ర సాయిలలో పాల్గొని విజయం సాధించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు కీడల్లో రాణించే విధంగా గేమ్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21,22,23వ తేదిలలో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ అధికారి అజ్మీర రామదాసు, దేవత ప్రభకర్, బిజు దేవస్య, మార్టిన్ లూథర్, సుధాకర్ ,మదన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

పాలకుర్తి, ప్రభాతవార్త.



భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల హైదరాబాద్‌లో ఎస్సీ రిజర్వేషన్ అమలుకు సహకరిస్తామని ఇచ్చిన హామీ మేరకు సహకరించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బుధవారం ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో కేంద్ర సామాజిక, న్యాయ శాఖ మంత్రి రాందాస్ అద్వాలేను కలిసి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నందున వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న వర్గీకరణకు న్యాయం చేకూర్చాలని ప్రతినిధి బృందం కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతినిధి బృందంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు, పాలకుర్తి మండలానికి చెందిన కోండ్ర శంకర్ మాదిగతోపాటు గుర్రాల శ్రీనివాస్, నాగారం చినబాపు, మంచాల యాదగిరి, మల్లెపోగు శ్రీనివాస్, చిన్నగల్ల యాదగిరి తదితరులున్నారు.

# ఆటో రిక్షా కార్మికుల ధర్నా.. రాస్తారోకో.. ఆర్డీవోకు వినతిపత్రం సమర్పణ






**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో, సంవత్సరాల తరబడి ఆటో రిక్షాలనే జీవనాధారం చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో కార్మికులు ఒక్కసారిగా వీధిన పడ్డామంటూ.. బుధవారం హుజురాబాద్, జమ్మికుంట మండల కేంద్రాలలో ప్రధాన రహదారులపై వందలాది మంది ఆటో కార్మికులు నేలపై బైఠాయించి, ధర్నా, రాస్తారోకోలు చేసారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిచడం ద్వారా తమ బతుకులు వీధిన పడ్డాయని, ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినట్లుగానే, తమ ఆటోలను సైతం ప్రభుత్వంలో విలీనం చేసుకుని, తమ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆటో రిక్షా కార్మికులు డిమాండ్ చేసారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. తమకు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇన్సూరెన్స్ ధరలు పెంచి అన్యాయం చేసారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా న్యాయం జరుగుతుందని భావిస్తే, మహాలక్ష్మి పథకంతో మా నోటిలో మట్టి కొట్టారని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు. తాము మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకానికి వ్యతిరేకం కాదని, వీధినపడ్డ కుటుంబాలకు జీవనోపాది కల్పించాలని ఆటో యూనియన్ కార్మికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. అనంతరం హుజురాబాద్ ఆర్డీవో ఎస్ రాజుకు, జమ్మికుంట తహసిల్దార్ రజినికి ఆటో యూనియన్ కార్మికులు వినతి పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో యూనియన్ కార్మికులు వందలాది మంది పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న
# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి కోడే మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మంథని పట్టణ సుందరీకరణలో మున్సిపల్ కమీషనర్ ప్రత్యేక చొరవ





### - ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ కమీషనర్గా బాధ్యతలు స్వీకరించిన గుట్టల మల్లికార్జునస్వామి తనదైన శైలీలో పట్టణ సుందరీకరణకు శ్రీకారం చుట్టారు. మంథని పట్టణంలోని ప్రధాన రహాదారులపైన ఇష్టారీతిగా తోడుపుదు బండ్లు పెట్టి ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న వాటిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా అంబేడ్కర్ చౌరస్తా నుండి గాంధీవిగ్రహాం వరకు ఉన్న ప్రధాన వ్యాపార కూడలీలో రోడ్డు మద్యలో ఉన్న చెట్ల కుండీలను తొలగించి రోడ్డును వెడల్పుగా చేశారు దీనితో గాంధీచౌక్లో ట్రాఫిక్ సమస్య లేకుండా చూశారు. అదేవిధంగా ట్రాలీ ఆటోలు, ఇతరాత్ర వాహానాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ఉంటున్న వాటిని తొలగించి ది ్వచక్ర వాహానాలు మినహా ఇతర వాహానాల పార్కింగ్ బస్టాండ్ వెనుక ఉన్న రోడ్డుపైన నిలిపేవిధంగా చర్యలు తీసుకున్నారు. వీటితో పాటు సహాకార బ్యాంకు ముందు నుండి మార్కెట్లోని రోడ్డుపైకి వచ్చి దుకాణాలు పెట్టి వాహానాలు వెళ్లటానికి కూడ ఇబ్బందులుగా ఉండటంతో రోడ్డుపైన దుకాణాలు పెట్టకుండా తగు చర్యలు తీసుకున్నారు. అదదేవిధంగా శ్రీపాదచౌక్లోని శ్రీపాదరావు విగ్రహాం నుండి బస్టాండ్ వరకు రోడ్డుపైన తోపుదు బండ్లు పెట్టి వ్యాపారాలు చేసుకునే వారితో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని పలు ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో ఈ రోడ్డుపై అడ్డంగా తోపుదు బండ్లు లేకుండా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా కమీషన్ చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునస్వామి తనదైన శైలిలో తెల్లవారుజామున పట్టణంలోని ప్రధాన వార్డులో తిరుగుతూ మున్సిపల్ సిబ్బందితో పట్టణాన్ని సుందరంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. మున్సిపల్ కమీషనర్గా భాద్యతలు స్వీకరించి వారం రోజులు కూడ గడవక ముందే పట్టణ ప్రజల మన్ననలను అందుకుంటున్నాడు. ఇదే తరహాలో ఉంటే మంథని పట్ ్టణం అందంగా కనిపించటంతో పాటు ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉంటుదని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

## రాజకీయాల్లో గెలుపోటములు సహజం..
# కార్యకర్తలు నిరుత్సాహ పడవద్దు

### - రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా ఏమిటిలో నిరూపించాలి.. మాజీ మంత్రి ఈటల రాజేందర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపడవద్దని, 2024లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా ఏమిటో నిరూపించాలని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎంపిఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు తనకు కంటికి రెప్పల కాపాడుకుంటూ వచ్చారని అదే విధంగా మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూడా కడుపులో పెట్టుకుంటారని, ఆశించి పార్టీ నిర్ధేశించిన ప్రకారం రాష్టస్థాయిలో పర్యటించి బిజెపి అభ్యర్ధుల గెలుపు కోసం కృషి చేశానని, తద్వారా నియోజకవర్గంలో ఎక్కువ శాతం దృష్టి సారించకపోవడం వల్లే ఓటమి తప్పలేదని దీనిని కార్యకర్తలు గమనించి రానున్న స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అత్యధిక స్థానాలు గెలుపొందే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. 20 ఏళ్ళ తన రాజకీయ ప్రస్థానంలో ఏనాడు తన కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి రానివ్వకుండా తానే అన్ని అయి రాజకీయాల్లో గెలుపొందాలని, కానీ నీచ రాజకీయాలకు తెరలేపిన కేసీఆర్ ఒక సైకో లాంటి కౌశిక్ రెడ్డిని నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించడంతో ముక్కుపచ్చలారని పసికందును రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకుని ఓట్లను అభ్యర్థించడం సిగ్గుచేటని, కుటుంబ సభ్యులతో ఓట్లను ఆర్థించిన కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చాలని, లేని యెడల ప్రజలు ప్రజా క్షేత్రంలో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

**ప్రజలే నా బలం..** నియోజకవర్గంలోని ప్రజలే నా బలమని అధికారంలో ఉన్న లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ గతంలో లాగా ప్రజలకు ఏ ఇబ్బందులు ఎదురైనా నన్ను సంప్రదించినా ఏడల మీ కష్టాలలో భాగమై తగిన న్యాయం చేస్తానని కార్యకర్తలకు, ప్రజలకు హామీలు ఇచ్చారు. తన 20 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో చైతన్యవంతమైన గడ్డ హుజురాబాద్ గడ్డ మాత్రమేనని, 2021 లో జరిగిన ఉప ఎన్నికలతో హుజురాబాద్ గత ప్రపంచ యావానికపై తనదైన ముద్ర వేసిందని, దీనికి సహకరించిన ప్రజలందరికి పేరు పేరునా ధన్యావాదములు తెలిపారు. నీచ రాజకీయాలకు తెరలేపి దొడ్డి మార్గంలో అధికారంలోకి రావాలని చూసిన కేసీఆర్ ను ప్రజలు ఫామ్ హౌస్ దారి పట్టించారని, దీనిని బారాస నాయకులు గుర్తెరిగి ప్రజలకు మంచి చేసే విధంగా రాజకీయాలు చేయాలని లేని యెడల ఎంతటి వారైనా ఓటమెరుగక తప్పదని ఈటల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మాజీ ఎంపిపి నేరెళ్ళ రాజమల్లు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎర్రం రాజు, సురేందర్, రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి సంపత్ రావు, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, ఠాగూర్ రాజేష్ లతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు వేల క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీకి సిద్ధం

### - జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేద క్రైస్తవులకు పంపిణీ చేసేందుకు 3వేల గిఫ్ట్ ప్యాకెట్లు సిద్ధం చేశామని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం నుంచి పెద్దపల్లి జిల్లాకు మూడువేల గిఫ్ట్ ప్యాకెట్లు వచ్చాయని, జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం వారీగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 1000 గిఫ్ట్ ప్యాకెట్లను నిరుపేద క్రైస్తవులకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా మంత్రి, స్థానిక శాసన సభ్యుల సమయం తీసుకొని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధకారి, తహావీల్దార్, సిసిఓసి, కమిటీ ద్వారా గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ జరుగుతుందని తెలిపారు.





# మంత్రులకు పెన్షనర్ల నేతల అభినందనలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రబిసి సంక్షేమ,రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖల మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర,జిల్లాల ప్రతినిధులు,హైదరాబాద్లో కలిసి శుభాభినందనలు తెలిపినట్లు ఆ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్కుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సానుకూలంగా స్పందించారని వివరించారు.అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి నవనీతరావు,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్కుమార్,కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షుడు ఎండి యాకూబ్,హైదరాబాద్ అధ్యక్షుడు హెచ్.రాములు,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవ రెడ్డి,కార్యదర్శి ఎలదాసరి లింగయ్య,రాష్ట్ర,జిల్లాల ప్రతినిధులు,మంత్రులను కలిసిన వారిలో ఉన్నారు.



# విద్యాసంస్థలలో ఘనంగా జరిగిన స్వ వికాస్ తల్లిదండ్రుల శిక్షణ కార్యక్రమం




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్‌నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్, ఆద్విత ఇంటర్నేషనల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంయుక్తంగా స్వ వికాస్ కార్యక్రమం పేరుతో తల్లిదండ్రుల శిక్షణ కార్యక్రమం ఆద్యంతం మనోరంజకంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ప్రముఖ సైకాలిస్ట్ సంద్ర సుధీర్ కుమార్ శిక్షణలో భాగంగా మాట్లాడుతూ.. విద్యార్థుల్లో మానసిక పరిణతి ఎలా జరుగుతుంది? తల్లిదండ్రులు నిజమైన ప్రేమ పంచుతారని, వారు నిజమైన హీరోలని తల్లిదండ్రుల, పిల్లల మధ్యలో ఉన్న ఖాళీని తల్లిదండ్రులు అర్థం చేసుకొని పిల్లలతో ఎలా వ్యవహరించాలో చక్కగా వివరించారు. తల్లిదండ్రులు పిల్లలను ఎప్పుడు కూడా పోలిక ఇతరులతో కాకుండా వారిలో జరుగుతున్న అభివృద్ధిలో చేయాలని, పిల్లలకు విలువలను ఆస్తులుగా ఇవ్వాలని, పిల్లలు తమ విద్యలో ఎలా విజయం సాధించాలో, చక్కని ఆత్మవిశ్వాసం ఎలా నింపాలో తల్లిదండ్రులకు సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ, చక్కని వ్యక్తిత్వం చదువుతోపాటు నేర్పించాలని, అలాగే తల్లిదండ్రులు ప్రతి కుటుంబానికి సంబంధించి కుటుంబ విలువలను నిర్ధేశించుకోవాలని, దాని ప్రకారం కుటుంబ క్రమశిక్షణ కొనసాగాలని, పిల్లలు ఉటుంబంలో, సమాంలో నిబంధనలు ఉన్నాయని, ఇంటిలో కూడా అలాంటి నిబంధనలు ఉంటేఏ పిల్లలు అద్భుతంగా తయారవుతారని అలాగే పిల్లల్లో చక్కని సృజనాత్మకత నైపుణ్యాలు అలవడేలా, వారి యొక్క సమగ్ర, సంపూర్ణ అభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం మారుతున్న ఆధునిక యుగంలో ఎంతగానో అవసరమని, వారి ద్వారానే పిల్లలు సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఒత్తిడి తట్టుకొని వారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ఆత్మవిశ్వాసాన్ని నింపాలని తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ శిక్షణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ విద్యాసంస్థల చైర్మన్ సొగాని కొమురయ్య మాట్లాడుతూ .. విద్య అనేది మహాసముద్రం లాంటిదని, విద్యార్థులు ఉత్తమ పౌరులుగా, దేశ అభివృద్ధిలో దోహదపడాలంటే చిన్నారుల విద్యాభివృద్ధిలో నిరంతరం తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతగానో అవసరమన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సొగాని అనుదీప్, స్లేట్ స్కూల్ (జన్నారం) కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి, వేదం స్కూల్ (బైంసా) కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వివేకానంద ప్రిన్సిపాల్ మిథున్ జేమిస్త్రీ, అద్వైత, ప్రిన్సిపాల్ చంద్రకళ, తివారి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో నాల్గోవ రోజు మహారుద్ర సహిత సహస్ర చండీ మహాయాగం



**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** చండీమాత పూజ చాలా శక్తివంతమైనదని, సకల శుభఫలాలను అందిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం దేశరాజ్ పల్లిలోని అల్ఫోర్స్ ప్రాంగణంలో 5 రోజుల పాటు నిర్వహించే మహారుద్ర సహిత సహస్ర చండి మహా యగంలో భాగంగా 4వ రోజు క్రతువుల గణపతి పూజ, గురువందనంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వశ్రేయస్సుకై ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సంకల్పానికి భీజం వేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. శాంతి స్థాపనకై కృషి చేయాలని చెప్పారు. లోక కళ్యాణార్థమై ప్రతి ఒక్కరు మానవాళికి చేయూతనివ్వాలని, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సమాజానికి హితంగా నిలవాలని చెప్పారు. భారతదేశంలో చాలా మంది చండీమాతని చాలా గొప్పగా ఆరాధిస్తారని తెలిపారు. అమ్మవారి పారాయణం చేయడం పూర్వజన్మ సుకృతమని, అష్ట ఐశ్వర్యాలను సిద్ధింపజేస్తాయని తెలిపారు. భారతదేశంలో ఉన్నటువంటి శక్తి పీఠాలలో విశేషంగా పూజలు నిర్వహిస్తారని, లోకం సుభిక్షంగా ఉండాలని పూజలు చేస్తారని చెప్పారు. అమ్మవారు శక్తి స్వరూపినియే కాకుండా సకల శుభ ప్రదాయిని అని చెప్పారు. లోకానికి రక్షణ ఇచ్చేది చండీమాత అని, సకల కోరికలు తీర్చేది చండీమాత అని తెలిపారు. వేడుకలలో భాగంగా వేద పండితులు ఆలపించిన పలు పాటలు, భజనలు చాలా ఆకర్షించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పాఠశాలల, కళాశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


# భగవతిలో చెఫ్ డే సంబరాలు





**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భగవతి పాఠశాలో ఫ్రే ప్రమరీ చిన్నారులు చెఫ్ డే సంబరాలతో చూపురులను అలరించేలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో అద్భుతంగా జరిగింది. నేటి జీవన విధానంలో ఆహార ప్రాముఖ్యతను గురించి తెలియజేసేందుకు చిన్నారులను చెఫ్‌లుగా తీర్చిదిద్ది వారికి ఆహారం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ వివిధ రకాల పండ్లు, పౌష్టిక, ఆరోగ్యకరమైన ఆహారాలను పరిచయం చేస్తూ వాటి యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. చిన్నారులందరూ చెఫ్‌ల వేషధారణతో ఎంతో ఆకట్టుకున్నారు. చెఫ్ వేషధారణో భగవతిలో ఒక ఆరోగ్యకరమైన, సాంప్రదాయ వంటకాలతో, నోరూరుంచే వంటకాలతో భోజనశాలను సృష్టించారు. పాఠశాల కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి మాట్లాడుతూ.. నేటి కాలంలో పిల్లలందరూ సాంప్రదాయ వంటకాలను మరచిపోయి జంక్ ఫుడ్‌కి అలవాటు పడుతూ జీవన శైలిని మార్చేస్తూ అనేక రకాల అనారోగ్యాల భారిన పడుతున్నారు అని, అందుకే ఎదుగుతున్న చిన్నారులకు పౌష్టిక, సాంప్రదాయ వంటకాలు, పండ్ల యొక్క ప్రాముఖ్యతను తెలిపేలా ఈ చెఫ్ డే కార్యక్రమం ఉందని తెలియజేశారు. ఇందులో పాల్గొన్న చిన్నారి చెఫ్‌లకు తన అభినందనలు, కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళల ఉచిత ప్రయాణం సవరించాలని అదనపు కలెక్టర్‌కు వినతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మహాలక్ష్మి పథకంలో మహిళల ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సవరించాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీకి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేద మహిళలకు, అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన పురుషులకు కూడా ఉచిత ప్రయాణాన్ని కలిగించాలని, రూ.లక్ష జీతం కలిగిన మహిళలకు ఈ పథకం నుంచి మినహాయించాలని, దీంతో ఆర్టీసీకి కొంత నష్ట తీవ్రత తగ్గుతుందని చెప్పారు. ఈ పరిమితులు లేకుండా మహిళలకు ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రైతు బంధు పథకం మాదిరిగానే ధనికులకు మేలు జరిగేలా, ప్రభుత్వాలకు నష్టం వాటిల్లేలా ఉందని అన్నారు. ఉచిత ప్రయాణాలతో ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా ఆటో డ్రైవర్లకు ప్రతి నెల 3వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. వినతి అందించిన వారిలో జిల్లా కన్వీనర్ కనకం గణేష్, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి బచ్చలి ఆమని, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు క్యాదాసి రమేష్, ఏదుల శంకరయ్య, బచ్చలి రాజయ్య, కుక్క మనోజ్, క్యాదాసి రాజు, దబ్బెట సందీప్ తదితరులున్నారు.



# కరీంనగర్ వార్త



## మా గ్రామానికి థార్ రోడ్డుతో బాటు బస్ సౌకర్యం కల్పించండి

**- ముదిమాణిక్యం గ్రామ ఉపసర్పంచ్ ముంజ శిరీష-ప్రకాష్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** మా గ్రామానికి థార్ రోడ్ సౌకర్యం లేకపోవడం వలన గత కొన్ని సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామ ఉపసర్పంచ్ ముంజ శిరీష-ప్రకాష్ బుధవారం రోజున విలేకరులతో తెలిపారు. వీరు మాట్లాడుతూ గత పదేళ్ళ పరిపాలనలో మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ పలుమార్లు హామీ ఇచ్చినప్పటికి నేటికి అమలుకు నోచుకోలేదని, పాలాభిషేకాలకు, శిలాఫలకాలకే పరిమితం అయిందన్నారు. గత ఆగష్టు నెలలో రోడ్డు పనులకు సంబంధించి శంకుస్థాపన చేసినప్పటికి నిధులు లేవని నిలిపివేశారని, ఇతర పార్టీల నాయకులు కూడా ఇదే విధమైన హామీ ఇచ్చారని, వారు కూడా పూర్తి చేయలేకపోయారని అన్నారు. ఎమ్మెల్యేలు మారుతున్నారు కానీ మా గ్రామానికి ఇటు థార్ రోడ్ లేక అటు బస్సు సౌకర్యం లేకపోవడం వలన వర్షా కాలంలో అనేక తిప్పలు పడుతున్నామని అంటున్నారు. ప్రస్తుత హుస్నాబాద్ ఎమ్మెల్యే, రవాణా శాఖ, బీసీ సంక్షేమం శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మా గ్రామాన్ని సందర్శించి మేము పడుతున్న కష్టాల నుండి మమ్మల్ని విముక్తి చేయాలని, మా గ్రామానికి థార్ రోడ్‌తో బాటు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ ఉపసర్పంచ్ ముంజ శిరీష- ప్రకాష్ చేతులు జోడించి కోరుతున్నారు.

## ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో

# ఆర్విన్‌ట్రీ విద్యార్థుల ప్రతిభ




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలో స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షలో 3వ తరగతి నుంచి జి.మణివర్షిత్, 4వ తరగతి నుండి ఎస్.కళాన్విత, 6వ తరగతి నుండి ఈ.సాయిసహస్ర, ఈ.సాయి భార్గవ్ రెడ్డి, 7వ తరగతి నుండి కె.శ్రీదీత్యశ్లోక జోనల్ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచి ద్వితీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాలల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. ఇంతటి ప్రతిభను కనబరచిన విద్యార్థులను పాఠశాలల చైర్మన్ రమణరావు వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చందుర్తి, ప్రభాతవార్త:** మల్లారం 132/33కెవి సబ్ స్టేషన్‌లో 33కెవి లైన్ మెయింటెనెన్స్ జరుగుతుండగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చందుర్తి సెస్ ఏఈ మహేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మర్రిగడ్డ, తిమ్మాపూర్, మల్యాల, రుద్రంగి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గామాలలో మర్రిగడ్డ, తిమ్మాపూర్, మూడపల్లి, అనంతపల్లి, ఆశిరెడ్డిపల్లి, జోగాపూర్, ఎన్గల్, రామన్నపేట, నర్సింగాపూర్, మల్యాల, చెరువుకుంటపల్లి, చందుర్తి, రుద్రంగి గ్రామాలలో గురువారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అన్నారు. సెస్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు.

# గెలిచినా... ఓడినా... మార్పు చెందే వ్యక్తిని కాను

**- వచ్చే ఎన్నికల్లో ప్రణాళికతో ముందడుగు వేస్తాం..**
**-మాజీ మంత్రి ఈటల రాజేందర్**



కమలాపూర్, ప్రభాత వార్త:
హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నా హయంలోనే జరిగిందని, నేను గెలిచినా... ఓడినా... మార్పు చెందే వ్యక్తిని కాదని మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటి హాల్ లో మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీల మధ్య ఘర్షణలు సహజమే. అధికార, విపక్షాల మధ్య ఘర్షణలు మామూలే. వీటికి అనేక కారణాలు ఉంటాయి అని అన్నారు. ఈ నియోజకవర్గంపై పగబట్టారు గత ముఖ్యమంత్రి కేసీఆర్ అని, గత ఎమ్మెల్యే ఎన్నికలలో ఓడిపోయిన వ్యక్తికి అధికారమిచ్చి మనపై కక్ష తీర్చుకున్నారని అన్నారు. ఈటలకు ఎలాంటి పేరు రాకూడదని నిర్ణయించుకున్నారని, కేసీఆర్ ఒడగొట్టే దమ్ము ఉన్న ఈటలను ఈ నియోజకవర్గంలో లేకుండా చేయాలనే దురుద్దేశంతోనే కేసీఆర్ ఉన్నారని విమర్శించారు. బిజెపిలో చేరిన తర్వాత కేవలం హుజురాబాద్ లోనే కాదు, తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించుకుని జరిగిన ఎన్నికలలో ప్రచారం చేశామని, పార్టీని గుర్తించి, గౌరవించి ఇచ్చిన బాధ్యతలను స్వీకరించానని అన్నారు. నాలాంటి నాయకులను, ఉద్యమకారులను ఎంతగానో అవ మానించారని, ప్రతి పక్షాలకు చెందిన నాయకులను, ఉద్యమకారులను ప్రత్యేక తెలంగాణలో ముందుకు రాకుండా కేసీఆర్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత నాలుగైదు నెలల ముందు కూడా ఇంత ప్రభావం చూపలేదని, కాంగ్రెస్ పార్టీ లిక్కర్ స్కామ్ పై చేసిన విషప్రచారం కారణంగా బిఆర్ఎస్ పార్టీకి, బిజెపికి దగ్గర సంబంధం ఉందని ప్రజలు నమ్మరని, ఇప్పుడు మన కర్తవ్యం ఒక్కటే, నేను గజ్వేల్‌లో కూడా పోటీ చేసింది బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటి కాదని చెప్పేందుకే అని, ప్రజలు కేసీఆర్ ను ఓడించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు కాబట్టి వారికి సపోర్ట్ చేయాలని అక్కడ కూడా పోటీ చేశానని తెలిపారు. ధీరుడు కొట్లాడతాడు కానీ, కన్నీళ్ళు పెట్టుకోడని నేను గతంలోనే చెప్పాను, సొమ్ముమవరిదైనా, సోకు ప్రజలకే ఉండాలని, అలాగే ఎవరు అభివృద్ధి పనులు చేసినా స్వాగతిస్తున్నామని అన్నారు. ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యే వ్యక్తి ప్రలోభాలకు గురి చేసి చస్తాను అని బెదిరించి, కన్నీళ్ళు పెట్టి, కాళ్ళు మొక్కిన వ్యక్తికి ప్రజలు లొంగిపోయారని అన్నారు. సోషల్ మీడియాలో చిల్లరగాళ్ళు పెట్టే కామెంట్లకు మనం స్పందించాల్సి న అవసరం లేదని, ముఖ్య నాయకులతో చర్చించి, పార్లమెంట్ ఎన్నికలలో ప్రణాళికలతో ముందుడుగు వేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, నేరెళ్ళ ఎంపిటిసి కొండం శ్రీనివాస్, కమలాపూర్ మండల ఇంచార్జ్ 66వ కార్పొరేటర్ గురుమూర్తి, బిజెపి శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో "ఫ్రెషర్స్" సంబరాలు

తిమ్మాపూర్ ప్రభాతవార్త:







మండలంలోని రామకృష్ణకాలనీలో గలవాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో యం.సీ.ఏ సీనీయర్ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆల్గోరిజా-2కె23 పేరుతో స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రేటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణంగా ప్రపంచం ఒక చిన్న గ్రామంగా మారిందని,విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునే మార్గం సుగమం అయిందని విద్యార్థులు కృత్రిమమేథస్సు మెషిన్ లర్నింగ్ వంటి అనేక అంశాలలో నైపుణ్యాలను పెంచుకొని అత్యున్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన డ్యాన్స్‌లు,నృత్యాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రకాశ్ రెడ్డి,వినోద్,ప్రిన్సిపాల్ సీ.హెచ్ శ్రీనివాస్,వి.బాపూజీ అద్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## నామకరణానికి హజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి సతీమణి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, సింగల్‌విండో డైరెక్టర్ తోట మల్లేశం మనువారలు నామకరణానికి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్‌కుమార్ సతీమణి కాంతకుమారి హజరై పాపను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, తడగొండ రాజు, ఎంపిటీసీ సభ్యులు కడారి సుప్రియ తిరుపతి, నాయకులు ఆకుల విష్ణు, పూసాల తిరుపతి, సతీష్‌రెడ్డి, కిషన్, మల్యాల ఎల్లయ్య, తిరుపతి రెడ్డి, నాంపెల్లి లక్ష్మీరాజం తదితరులు ఉన్నారు.

### నంచర్ల గ్రామ సర్పంచ్‌కు పరామర్శ

మండలంలోని నంచర్ల గ్రామ సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం తలకు సర్జరీ చేసుకొని ఇంటి వద్ద ఉన్న సర్పంచ్‌ను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్ సతీమణి కాంతకుమారి పరామర్శించారు.

## రెండు గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని పెగడపల్లి, నామాపూర్ గ్రామాలలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆమలు చేస్తున్న సంక్షేమ ఫథకాలను ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడివో పుల్లయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని 2047 సంవత్సరానికి అభివృద్ధి, స్వావలంబన చెందిన దేశంగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. వలసవాద జాడలను లేకుండా చేయటం, మన వారసత్వాన్ని పండుగలాగా జరుపుకోవాలని, భారత పౌరులుగా ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులు విధులను బాధ్యతతో నిర్వహిం చాలన్నారు. బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అద్భుత ప్రగతిని సాధిస్తుందని అన్నా రు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి పౌరుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, ఇనుగండ్ల కురుణాకర్ రెడ్డి, కార్యదర్శులు ప్రవీణ్, చిర్ర తిరుపతి, బిజెపి నాయకులు పల్లె మోహన్ రెడ్డి, సంకిటి రవీంధర్ రెడ్డి, చింతకింది కిషోర్ కూమార్, తడగొండ అంజన్న, అనీల్ తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ వార్త



## సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు

**-ఎస్ఐ సీమా ఫర్హీన్**

కమలాపూర్, ప్రభాత వార్త:



యువత మేల్కొని డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయాలని కమలాపూర్ మండలం ఎస్ఐ సీమా ఫర్హీన్ పేర్కొన్నారు. కమలాపూర్ మండలం అంబాల గ్రామ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల యందు విద్యార్థులకు సైబర్ నేరాలు, మారకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, కొకైన్, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు , యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. టెక్నాలజీని వాడుకుని నేరగాళ్ళు డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్ లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఫోన్‌లు ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మేసేజ్ లకు స్పందించకూడదని అన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విజృంభిస్తున్న కరోనా పాజిటివ్ కేసులు

**-కొత్త వేరియంట్ పై అప్రమత్తంగా ఉండాలి**
**-మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు**

కమలాపూర్, ప్రభాత వార్త:



తప్పిపోయింది అనుకున్న కరోనా ముప్పు... రూపం మార్చుకుని మళ్ళీ వచ్చేసింది. కరోనా జేఎస్ - 4 వేరియంట్ విజృంభిస్తుంది. రెండు రోజులుగా కొత్త వేరియంట్ తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఏకంగా మళ్ళీ కరోనా మరణాలను పరిచయం చేస్తోంది కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమలాపూర్ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు కోరారు. ఇతర దేశాలలో కరోనా మహమ్మరి మళ్ళీ విజృంభిస్తుందని మన దేశంలో కూడా ఢీల్లీ, ఉత్తరప్రదేశ్, కేరళ వంటి రాష్ట్రాలలో కరోనా కేసులు పెరుగుతున్నాయని వారు అన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైందని తెలిపారు. దేశంలో కోవిడ్ కేసుల సంఖ్య మళ్ళీ పెరుగుతుందని, ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ బారిన పడి ఆరుగురు మృతి చెందారని అన్నారు. ఈ తాజా పరిణామాలు ప్రజలను మళ్ళీ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, కరోనా కేసుల పెరుగుదల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై రాష్ట్రాలకు కీలక సూచనలు జారీ చేసిందన్నారు. ఈ వేరియంట్ లో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి లక్షణాలు ఉంటాయి. కొంతమందిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తున్నట్లు వారు తెలిపారు. ఏమైనా కరోనా లక్షణాలుగా కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ని సంప్రదించాలని కోరారు. కేసులు పెరిగితే మళ్ళీ టెస్టులు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. రాబోయే పండుగల సీజన్ల దృష్ట్యా ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, మాస్కులను ధరించాలని మండల ప్రజలను కోరారు.

# నేటి హైదరాబాద్ సమావేశంపై కార్మికుల ఆసక్తి

పాలకుర్తి, ప్రభాతవార్త.



కేశోరాం కాంట్రాక్టు కార్మికుల డిమాండ్ల అమలుకు సంబంధించి హైదరాబాద్‌లో గురువారం సమావేశం జరుగనుంది. మంగళవారం తమ న్యాయమైన డిమాండ్లు అమలుకు నోచుకోవడం లేదని కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడైన సూర సమ్మయ్య కార్మికులతో కలిసి కంపెనీ ముందు నిరసనకు దిగారు. సుదీర్ఘ కాలంగా తమ డిమాండ్ల విషయంలో యాజమాన్యంతో చర్చలు జరుగుతున్నాయని, అవి కొలిక్కి రాకపోవడంతో నిరసనకు దిగాల్సి వచ్చిందని ఈసందర్భంగా కార్మికులను ఉద్దేశించి అన్నారు. సుదీర్ఘ నిరసన అనంతరం యాజమాన్యం, కార్మిక సంఘం మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పం దంలో భాగంగానే గురువారం హైదరా బాద్‌లో చర్చలు జరు గనున్నాయి. చర్చల్లో పాల్గొనేందుకు సూర సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కాల్వ అం జయ్య, ఇతర యూని యన్ క్రియాశీలక నాయకులు హైదరా బాద్‌కు పయనం అయ్యారు.

హైదరాబాద్‌లో గురువారం జరుగనున్న చర్చల పైన బుధవారం అంతా కర్మాగారంలో చర్చనీ యాంశం అయ్యింది. ఈ సమావేశం ఫలప్రదం అవుతుందని కార్మికులు ఆసక్తితో ఉన్నారు. యూనియన్ కాలప రిమితి ముగిసినందున సూర సమ్మయ్య కూడా ఈ సమావేశంలో తమ డిమాండ్ల అమలును గట్టిగా ప్రస్తావించను న్నట్లు పేర్కొన్నారు. 90 మందికి బేసిక్‌లతోపాటు ఇతర డిమాండ్లు తాము యాజమాన్యం ముందు ఉంచామని, ఇవే డిమాం డ్లను బుధవారం జరుగనున్న సమావేశంలో యాజమాన్యం ముందు ఉంచడం జరుగుతుందని సూర సమ్మయ్య బుధవారం ప్రభాతవార్తతో పేర్కొ న్నారు. తాము ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలను టువంటి కృతనిశ్చయంతో ఉన్నామని, ఆ దిశలోనే తాము పయనిస్తామని, ఏ కోశాన కూడా రాజీపడే ప్రసక్తే లేదని సూర సమ్మయ్య పేర్కొన్నారు. యాజమాన్యం పూర్తి స్థాయిలో సహకరిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

### సమావేశంపైననే ఎన్నికల భవిష్యత్...

గురువారం హైదరాబాద్‌లో జరుగనున్న కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్ల అమలు సమీక్ష సమావేశంపైననే తదుపరి ఎన్నికల నిర్వహణ భవిష్యత్ ఆధారపడి ఉంది. యూనియన్ కాలపరిమితి ముగిసినందున ఎన్నికలు నిర్వహించాలని కొన్ని కార్మిక సంఘాలు ఇప్పటికే కర్మాగారంలో తమ వాదనలను వినిపిస్తున్నారు. అటు యాజమాన్యంను కలిసి ఎన్నికల నిర్వహణకు సహకరించాలంటూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అంతేగాకుండా ఎన్నికలపైన కార్మికుల అభిప్రాయాన్ని కూడా తెలుసుకునే పనిలో ఉన్నారు. దీనికి తోడు కార్మిక శాఖ ఉన్నతాధికారులను, పోలీసు అధికారులను కూడా కలిసి యూనియన్ కాలపరిమితి ముగిసి మూడు నెలలు గడుస్తున్నందున తక్షణం ఎన్నికల నిర్వహణకు సహకరించాలని వారు వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. గత సాధారణ ఎన్నికలకు ముందే ఎన్నికలు జరగాల్సి నప్పటికీ డిమాండ్ల పరిష్కారం కాకపోవడంతో ప్రస్తుత యూనియన్‌కు కొంత సమయం ఇవ్వడం జరిగిందని, నేడు హైదరాబాద్‌లో జరిగే ఈ సమావేశం ఫలితాన్ని అనుసరించి తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని ప్రతిపక్ష కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. అర్హులైన కార్మికులు కూడా హైదరాబాద్‌లో జరిగే సమావేశంపైననే ఆసక్తి కనబరుస్తున్నారు. కర్మాగారంలో ఈ అంశం బుధవారం చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా గానీ అటు యూనియన్ నాయకులకు, ఇటు ఎన్నికల నిర్వహణకు డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నాయకులకు అర్హులైన కార్మికులకు నేడు హైదరాబాద్‌లో జరిగే సమావేశం కొలమానంగా మారింది.

## సింగరేణిలో సమస్యలను పరిష్కరించాలని డైరెక్టర్‌కు వినతి

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.



సింగరేణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పా ఎన్.బలరాంను కలిసి బుధవారం వినతి పత్రం అందజేశారు. సింగరేణి మారు పేర్ల మార్పు సమస్యను పరిష్కరించాలని, వారసుల వయస్సు సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా రిటైర్డు కార్మికులకు ఏరియర్స్, లాభాల వాటా వెంటనే చెల్లించాలని ఈ వినతి ద్వారా కోరారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ఈ సమస్యలపై చర్చించి తక్షణమే పరిష్కార మార్గాలను చూపించాలని కోరగా, దీనికి డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. వినతి అందించిన వారిలో నాయకులు సాలిగామ మల్లేష్, ఈ.నరేష్ ఉన్నారు.

## ఖోఖో రాష్ట్ర స్థాయి పోటీలకు ఐపిఎస్ పాఠశాల విద్యార్థులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి 14 సంవత్సరాల బాలికల ఖోఖో పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎస్.శ్వేతశ్రీ, వి.కావ్యశ్రీలు చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ క్రిష్ణ ప్రియ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, డిసెంబర్ 20 నుంచి 22 తేదీలలో ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి పెద్దపల్లి జిల్లాకు, ఐపిఎస్ పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, విద్యార్థులున్నారు.

## బాధిత కుటుంబానికి స్నేహితుల చేయూత

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కొండ బాలకృష్ణ గౌడ్ గుండెపోటుతో పది రోజుల క్రితం మరణించగా, బాధిత కుటుంబానికి 1991-92 పదవ తరగతి విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి బుధవారం 35వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటారు. భవిష్యత్‌లో ఈ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తన చిన్న నాటి మిత్రులు లింగంపల్లి లక్ష్మీరాజం, ఇందూరి మధు, దురిశెట్టి ప్రేమ్‌చారి , గజవాడ శ్రీనివాస్, దుమ్మ అంజయ్య, నలుమాస రవీందర్ రెడ్డి, నేతికుంట సత్తయ్య, దారం కిషన్ రెడ్డి, మెంగని బాల్‌రాజు, సనుగుల మురళీ, మునిగంటి లక్ష్మీపతి, మారుపాక తిరుపతి, చంద్రు నాయక్, చిలుక రాజు తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## అక్రమ నిర్మాణాల తొలగింపు

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు బుధవారం 31వ డివిజన్ కూరగాయల మార్కెట్‌లో అనధికారికంగా నిర్మించిన షెడ్‌ను తొలగించారు. దీంతోపాటు 37వ డివిజన్ అడ్డగుంటపల్లి చెరువు స్థలంలో కాలువ పూడ్చి చేపడుతున్న నిర్మాణ పనులను నిలిపివేయించారు.

## సింగరేణి స్కూల్స్‌ను ఆధునీకరించి సిబిఎస్ఈ సిలబస్‌తో ప్రారంభించేలా కృషి చేస్తాం

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.



ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపిస్తే సింగరేణి స్కూల్స్‌ను ఆధునీకరించి, సిబిఎస్ఈ సిలబస్‌తో ప్రారంభించేలా కృషి చేస్తామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిలో బ్రాంచి ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి కారుణ్య నియమకాల ద్వారా యువ కార్మికుల సంఖ్య పెరుగుతుందని, ప్రస్తుతం సింగరేణిలో స్కూల్ అన్ని కూడా మూత పడుతున్నాయని, పిల్లల చదువులకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఈసారి గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు యూనియన్‌ను గెలిపిస్తే ఈ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం యూనియన్‌లో చేరిన 10 మందికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.బిఐపతి, మేదరి సారయ్య, మండే శ్రీనివాస్, తోట నరహరి రావు, ఆసరి మహేష్, ఆరెపల్లి రాజమౌళి, ఎస్‌కె.గౌస్, కారం సత్తయ్య, వంగల రాములు తదితరులున్నారు.

## మహిళలకు ఆటల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో మహిళలకు, మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో రన్నింగ్, బోల్ త్రో, బాంబ్ ఇన్ సిటీ తదితర పోటీలను చేపట్టారు. యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు, మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి ఈ నెల 23న జరిగే సింగరేణి దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నారు.

# చొప్పదండి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**-సమస్యలపై అవగాహన ఉంది**
**-ఎన్నికల మానిఫెస్టో హామీలన్ని వంద రోజుల్లో నెరవేరుస్తాం**
**-ఎవరికి కమీషన్‌లు ఇవ్వద్దు**
**-రాష్ట్రంలో ఆదర్శవంతమైన ప్రజాపాలన కొనసాగుతుంది**
**-చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాతవార్త.






సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశానని అన్నిపరిస్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్యసమావేశంలో మాట్లాడారు. నూతనంగా ఎమ్మెల్యేగా గంగాధర మండల సమావేశానికి రావడం ఆనందంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా సమస్యలపై అగాహన ఉందన్నారు.ప్రతి సమస్యను నెరవేర్చుతానని అన్నారు.ఎవరికి కమీషన్‌లు ఇవ్వవద్దని తెలిపారు.రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన కొనసాగుతుందని అన్నారు. తనను సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాల సర్పంచ్‌లు సమస్యలను లేవనెత్తగా కొన్నింటిని అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడారు. సభ్యుల సమస్యలు ఇలాగ్రామాలలో పెంపుడు జంతువుల బెడద బాగా ఉందని గ్రామాల సర్పంచ్‌లు సమస్యను లేవనెత్తగా వాటిని స్థానికంగా పరిస్కరించుకోవాలని అటవి శాఖ అధికారిణి కిరణ్మయి అన్నారు.రెవెన్యూ సమస్యలు గత పదేండ్లుగా పరిస్కారం కాలేదని ఒద్యారం,కురిక్యాల గ్రామాల ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.విధ్యుత్ సమస్యలపై ప్రస్తావిస్తూ ఉప్పరమల్యాల గ్రామంలో నిత్యం కరెంటు కోతలు ఉన్నాయని సబ్‌స్టేషన్ సమస్యలవల్ల ఇబ్బందులు ఉన్నాయని సమస్యల వెంటనే పరిస్కరించాలని కోరారు.ర్యాలపల్లిలో పెద్దమ్మగుడి వద్ద ట్రాన్సు షార్మర్‌కోసం పలు మార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేదని ఎంపిటిసి అట్ల రాజిరెడ్డి అన్నారు.ఉపాధిహామి అధికారిణి లోకేశ్వరీ పనులు చేయించడంలో సమాచారం ఇవ్వడం లేదని క్ష్మిదేవిపల్లి సర్పంచ్ విజయలక్ష్మి సభకు తెలిపారునారాయణపూర్ గ్రామ పరిధిలోని ఇస్తారుపల్లికి ప్రత్యేక డీలర్ దూపాయం కావాలని సర్పంచ్ ఎండి నజీర్ కోరారు.వెంటనే మంజరు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రకృతివనం మొక్కలకు నీరు అందిస్తే ట్యాంకర్ బిల్లులు రావడం లేదని గ్రామ సర్పంచ్‌లంతా అన్నారు.ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడుతుందని వెంటనే డిప్యూటేషన్‌పై టీచర్లను ఇవ్వాలని ఒద్యారం సర్పంచ్ కోరారు.గ్రామాలలో బస్సు సౌకర్యం లేదని గత 10 ఏండ్లు సమస్యను చెప్పి పట్టించుకోవడం లేదని నాగిరెడ్డిపూర్ ఎంపిటిసి బాగ్యలక్ష్మి అన్నారు. బస్సు సౌకర్యం కల్పించడం సరియోందేనని అందకు ఆటో డ్రైవర్లకు బృతి పోతుందని దానిపై అలోచిం చాలని గట్టుభూత్కూర్ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే కలుగజే సుకొని బస్సు లు వెళ్లని గ్రామాల జాబితా తయారు చేయాలని ఆర్‌టిసి అధారులకు తెలిపారు.కొన్ని సమస్యలను అధికారులకు సూచించి పరిస్కరించారు. ఆకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధూకర్, మండల తహాసీల్దార్ రమేష్ ,మండల అభివృద్ధి అధికారి మల్హోత్రా,ఐసిడిఎస్ అధికారిణి కస్తూరి,వైస్ ఎంపిపి కంకణారాజగోపాల్‌రెడ్డి గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొసమెరుపు, సర్వసభ్యవేశం జరుగుతుండగా ఇతరులు వచ్చి సమావేశంలో కూర్చోవడాన్ని గుర్తించిన ఎంపిడివో సమావేశహాలులో నుండి వెళ్ళి పోవాలని ప్రకటించారు.

## చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా దూస రాము

చొప్పదండి ప్రభాతవార్త:



అంతర్జాతీయ క్రిష్ణ శ్రీ చైతన్య సమితి అద్యక్షులు కళ్యాణం అప్పారావు, ఉపాధ్యాక్షులు నలుమాచు చంద్రశేఖర్‌లు అయోద్య రామయ్య పున: ప్రతిష్ట కొరకు కోటి తలంబ్రాలు, దీపోత్సవం జరిగే కార్యక్రమానికి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా దూస రామును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొరుకొండకు చెందిన క్రిష్ణ చైతన్య అద్వర్యంలో 13వ జ్ఞానయజ్ఞంలో బాగంగా గోటితో వొలిచే తలంబ్రాలు భద్రచలం, ఒంటిమిట్ట, అయోద్య రామయ్య ప్రాణ: ప్రతిష్ట, సీతారాముల కళ్యాణం కొరకు గోటితో వొలిచే కోటి తలంబ్రాలు 25 లక్షల దీపోత్సవం జరిగే దీక్ష జ్ఞానయజ్ఞంలో పాల్గొనుటకు భక్తులు ఇంటింటికి శ్రీరామనామం, చాలీసా పారాయణములు చేయాలని కోరారు. ఇట్టి నియమకాన్ని అభినందిస్తూ ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, డోలి రాజయ్య, కటకం మహేష్, విశ్వహిందు పరిషత్ అద్యక్షులు పడకంటి క్రిష్ణ, 4వ వార్డు కౌన్సిలర్ చేపూరి సత్యనారాయణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఓటర్ జాబితాలలో చేర్పులు, మార్పులపై అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం శాసనసభ నియోజకవర్గ స్థాయి మల్టీ ట్రైనర్స్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్యాల తహశీల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, అసెంబ్లీ లెవెల్ మల్టీనేర్స్ సతీష్, వెంకటేశ్వర్లతో పాటు మండలంలోని అన్ని గ్రామాల బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా దూస రాము

చొప్పదండి ప్రభాతవార్త:

అంతర్జాతీయ క్రిష్ణ శ్రీ చైతన్య సమితి అద్యక్షులు కళ్యాణం అప్పారావు, ఉపాధ్యాక్షులు నలుమాచు చంద్రశేఖర్‌లు అయోద్య రామయ్య పున: ప్రతిష్ట కొరకు కోటి తలంబ్రాలు, దీపోత్సవం జరిగే కార్యక్రమానికి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా దూస రామును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొరుకొండకు చెందిన క్రిష్ణ చైతన్య అద్వర్యంలో 13వ జ్ఞానయజ్ఞంలో బాగంగా గోటితో వొలిచే తలంబ్రాలు భద్రచలం, ఒంటిమిట్ట, అయోద్య రామయ్య ప్రాణ: ప్రతిష్ట, సీతారాముల కళ్యాణం కొరకు గోటితో వొలిచే కోటి తలంబ్రాలు 25 లక్షల దీపోత్సవం జరిగే దీక్ష జ్ఞానయజ్ఞంలో పాల్గొనుటకు భక్తులు ఇంటింటికి శ్రీరామనామం, చాలీసా పారాయణములు చేయాలని కోరారు. ఇట్టి నియమకాన్ని అభినందిస్తూ ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, డోలి రాజయ్య, కటకం మహేష్, విశ్వహిందు పరిషత్ అద్యక్షులు పడకంటి క్రిష్ణ, 4వ వార్డు కౌన్సిలర్ చేపూరి సత్యనారాయణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం దేవుని తండా గ్రామ సర్పంచ్ పంతుల్ నాయక్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మినర్సింహ రావు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సనుగుల సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, సింగల్ విండో చైర్మన్ జలగం కిషన్ రావు, లింగంపేట ఎంపిటిసి రమేష్ రావు, నాయకులు లింగంపల్లి రాజం తదితరులున్నారు.



# చొప్పదండి వార్త



## వార్షికోత్సవానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రావాలని ఆలయ కమిటి నాయకులు ఆహ్వానించారు. ఈ మేరకు ప్రథమ వార్షికోత్సవ కరపత్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈనెల 24న ఉదయం 9 గంటలకు నగర సంకీర్తన, 25న సాయంత్రం 6.30 నిమిషాలకు కళ్యాణ మహోత్సవం 26న ప్రథమ వార్షికోత్సవ పౌర్ణమి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. వార్షికోత్సవానికి హాజరవుతానని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వహకులు ప్రధాన ఆలయ అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్, డిసిసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి, ట్రస్మా మండల అద్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్, కోశాధికారి కునమల్ల దేవానంద్, కరస్పాండెంట్లు కడారి రవికుమార్, తమ్మడి కనకరాజు, నాగోతు వినోద్‌కుమార్, మొలుమూరి రమేష్, నాగరాజు, వడ్నాల స్వప్న నవీన్ కుమార్, వినీల్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

**- ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండి విద్యార్థులు 4 గురు అండర్ 17 విభాగంలో సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎస్. సంతోష్, బి. శేఖర్, బి. వైష్ణవి, కె. అంజలిలను ప్రధానోపాధాయయులు వి. రాజిరెడ్డి ఫిజికల్ డైరెక్టర్ కె. క్రిష్ణ ఎస్ఎంసి చైర్‌పర్సన్ మమత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలు నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 21 నుండి 22 వరకు రెండు రోజులు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు పిడి క్రిష్ణ కృషితో నెట్‌బాల్, సాఫ్ట్‌బాల్‌లో విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసంతోపాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని జాతీయస్థాయిలో రాణిస్తే ఉన్నత చదువులతో పాటు కొన్ని కేటగిరి ఉద్యోగాలకు రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. విద్యార్థులు మరింత పట్టుదలతో కృషి చేసి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆశిస్తు విద్యార్థులకు శుభాశీస్సులు అందజేసినారు.

# నల్లగొండ పట్టణంలో ఘనంగా ప్రతీక్‌రెడ్డి వర్ధింతి

వెల్లువలా తరలివచ్చి రక్తదానం చేసిన పార్టీ శ్రేణులు, అభిమానులు

పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి అల్లుడు ప్రణవ్‌రెడ్డి

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*





రాష్ట్ర రోడ్డు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనయుడు ప్రతీక్‌రెడ్డి 12వ వర్ధంతిని బుధవారం నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి నివాసంతో పాటు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగారక్తదానం నిర్వహించారు. కళాశాలలో నూతనంగా నిర్మించిన కాన్ఫరెన్స్ హాల్‌ను ఎంజియు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించి మెటీరియల్ ప్రతి ఫౌండేషన్ చైర్మన్ గోనెరెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. కళాశాలలో నిర్వహించిన ఉచిత రక్తదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు వెల్లువలా తరలివచ్చారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు రక్తదానం చేశారు. 260 మందికి పైగా రక్తదానం చేశారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మరియమాత చర్చిలో ప్రతీక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనాథాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతీక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అల్లుడు ప్రణవ్‌రెడ్డి నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, ప్రతి ఫౌండేషన్ చైర్మన్ ఎం.వి. గోనెరెడ్డి, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి మనిమద్ది సుమన్, తిప్పర్తి జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఏసిహెచ్ పుల్లారావు, డాక్టర్ ఎన్ని రాములు, కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, ఇంతియాజ్, సమీర్, బొజ్జశంకర్, బాబా, బోగరి ఆనంద్, బుర్రి రజిత యాదయ్య, ఇబ్రహీం, నవీన్‌కుమార్, గడిగ హిమబిందు శ్రీనివాస్, ఖయ్యూం బేగ్, చిన్నాల అలివేలు జానయ్య, ప్రదీప్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఇంతియాజ్ హుస్సేన్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, ఇంతియాజ్, కంచి మధుసూదన్, బాబా, ఇటికాల శ్రీనివాస్, వంగాల అనిల్‌రెడ్డి, దుబ్బ అశోక్ సుందర్, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, ఏదుల్ల శ్రీధర్‌రెడ్డి, మామిడి కార్తీక్, గోలి రవి, పిల్లి రమేష్ యాదవ్, గాలి నాగరాజు, ఏదుల్ల శ్రీధర్‌రెడ్డి, పున్న పవన్‌కుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లను నివారించాలి

*చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

ప్లాస్టిక్ కవర్లను నివారించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఏనుగు అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ హైస్కూల్ నందు క్రీడా భారత ప్రభుత్వ వారి హైద్రాబాద్ కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ జాయింట్ డైరక్టర్ ఏనుగు అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా శాస్త్రవేత్తలు బాసుదేవ్ సర్కార్, డాక్టర్ కెవి గోపినాథ్, మున్సిపల్ కమీషనర్ రామ్ దుర్గారెడ్డిలు విద్యార్థులకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వివరిస్తూ ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ కవర్లని వాడకుండా బట్ట సంచిని వాడే విధంగా తల్లి దండ్రులు తెలియజేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గట్టు అలెగ్జాండర్ రెడ్డి, అరబిందో స్కూల్ ప్రిన్సిపల్ మహమ్మద్ జమీరుద్దీన్,



పాఠశాల డైరక్టర్లు బోళ్ల జానకిరామ్‌రెడ్డి, సిలువేరు యాదగిరి, ఏనుగు యాదగిరిరెడ్డి, ఏరుకొండ పద్మ, నర్రా బిక్షంరెడ్డి, అలీమొద్దీన్, హరికృష్ణ, లావణ్య, శోభారాణి, సునీత, అర్చన, పావని, స్వాతి, లక్ష్మి,మరియు శ్రీవాణి తదితరులు ఉన్నారు.

# ఘనంగా కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతి

*రామన్నపేట, డిసెంబరు20 ప్రభాతవార్త*



రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడైన దివంగత ప్రతీక్‌రెడ్డి 12వ వర్ధంతిని బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక సుభాష్ సెంటర్లో ప్రతీక్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి జమీరుద్దీన్, సర్పంచి గోదాసు శిరీషపృథ్వీరాజ్, డాక్టర్ వీరన్న, ఎం.పి.టీ.సి వనం హర్షిణీచంద్రశేఖర్, ఎం.పి.టీ.సి ఎం.డి రెహాన్, మాజీ సర్పంచి ఆకవరపు మదుబాబు, మాజీ ఎం.పి.టీ.సి సాల్వేరు రోజాలింగం, మినుముల సందీప్‌కుమార్, జెల్లా వెంకటేశం, గొలుసుల ప్రసాద్, వల్లపు రవి, ఎం.డి నాసర్, అజార్, క్రాంతి, మహబూబ్ అలీ, కేశవదాస్ వెంకటేశం పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత ప్రయాణాన్ని హేతుబద్దంగా సవరించాలి

*మర్రిగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని హేతుబద్దంగా సవరించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ బి. శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్వై గిరి మాట్లాడుతూ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, ఆర్థిక నష్టాలు ఉన్నాయన్నారు. హేతుబద్దంగా ఉచిత ప్రయాణాన్ని సవరించాలన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలన్నారు. దీంతో నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తుల ఉచిత ప్రయాణాన్ని నియంత్రించవచ్చని, తెల్లరేషన్ కార్డు కలిగి ఇంటిని పోషించే పేద పురుషులకు కూడా ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికులపై పడుతుందని దీంతో ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికులకు నెలకు రూ. 3 వేల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, లక్ష్మణ్, జగన్, బౌద్ధ బిక్షం, గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పవిత్ర అక్షింతల శోభాయాత్ర

*వేములవాడ, ప్రభాతవార్త.*



వేములవాడ పట్టణంలో బుధవారం అయోధ్య నుంచి తీసుకొచ్చిన అక్షింతల శోభయాత్ర ఘనంగా జరిగింది. తిప్పాపురం బ్రిడ్జి నుంచి వేముల వాడ రాజన్న ఆలయం వరకు జరిగిన శోభయాత్ర కన్నుల పండుగగా జరిగింది. విద్యార్థుల నృత్యాలు, కోలాటాలతో పట్టణం పులకించి పోయింది. జైశ్రీరామ్... జై శ్రీరామ్ అనుకుంటూ నినాదాలు చేస్తూ జరిగిన శోభా యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, విహెచ్‌పి నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు, హిందూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయోధ్య రామమందిరం నుంచి తెచ్చిన అక్షింతలు జనవరి 1 నుంచి 15 వరకు ప్రతి ఇంటికి చేరవేరుస్తామని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ

*వేములవాడ, ప్రభాతవార్త.*



వేములవాడ అర్బన్ మండలం చింతల్ఠాన గ్రామానికి చెందిన జాతర కొండ మల్లవ్వ (55), కుర్ర బాలవ్వ (55) ఇద్దరు మహిళ వ్యవసాయ కూలీలు పని నిమిత్తం వెళ్లి వస్తుండగా, వేములవాడ మండలం నాగయ్యపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. బుధవారం బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహ రావు మృతుల కుటుంబాల ఇంటి వద్దకు చేరుకొని మృతదేహాలకు పూలదండలు వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవునిడి ప్రార్థించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన బాధితులను ఏరియా ఆసుపత్రిలో పరామర్శించి, మెరుగైన చికిత్స అవసరం ఉన్న వారికి చల్మెడ ఆసుపత్రికి పంపించారు. వారి వెంట గ్రామ సర్పంచ్ రాణి, అర్బన్ సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, వైస్ ఎంపిపి రవిచంద్ర రావు, గుర్రం మల్లారెడ్డి, పార్వతీ మహేష్ గౌడ్, వెంకట రాములు, బొప్ప శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఇంటింటికి అయోధ్య అక్షింతలు

*నడిగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామమందిర అక్షింతలను మండలంలో ఇంటింటికి అందజేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముందుగా అక్షింతలు నడిగూడెం చేరుకోగా రామభక్తులు స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించిన అనంతరం మండలంలో పంపిణీ చేస్తున్నారు. ఈ నెల 26న అక్షింతలతో కూడిన కలషాలను ఊరేగించేందుకు ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారకులు నిర్ణయించారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావొచ్చింది. వచ్చే జనవరిలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అక్షింతలు మండలానికి, గ్రామాలకు చేరుకోవడంతో ఇంటింటికి అందజేస్తూ రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరుతున్నారు.

# కలిసికట్టుగా పోరాడుదాం : మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తిరుమలగిరి 20 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి అందరం కలిసికట్టుగా పోరాడుదామని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం కృషి చేశానని చెప్పారు. ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. ప్రజల తీర్పును అంగీకరిస్తానని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకుపోవడంలో కార్యకర్తలు విఫలమయ్యారని అన్నారు. నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జిగా ఉంటూ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని చెప్పారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నాం, ఐదు సంవత్సరాలు ఓపికతో పనిచేయాలని చెప్పారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో పోతుందని బై ఎలక్షన్లు వస్తే మళ్లీ తానే పోటీ చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఎండగట్టాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించుకోని



బలాన్ని నిరూపించుకోని భవిష్యత్తుకు బాటలు వేయడం కోసం పోరాడుదామని చెప్పారు. ఈ సమావేశంలో ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని, ఎంపిపి స్నేహలత, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు ఎస్.రఘునందన్‌రెడ్డి, తాటికొండ సీతయ్య, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు డబ్బులు ఇప్పించండని వినతి

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



దళిత బంధులో అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకోని మాకు రావాల్సిన డబ్బులను ఇప్పించాలని మండలంలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన దళిత బంధు బాధితులు బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ దళిత బంధు పథకంలో తమకు డబ్బులు 9 లక్షల 90 వేలు మంజూరయ్యాయని ఏజెన్సీ నిర్వాహకులు జిఎస్టీ పేరిట డబ్బులు కాజేసి లబ్దిదారులకు 7 లక్షల 3 వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. తాము గొర్రెల యూనిట్‌కు దరఖాస్తు చేసుకున్నామని దానిని మార్చి కిరాణా షాపుతో ఏజెన్సీ దారుడే మార్చాడని చెప్పారు. మాకు రావాల్సిన మొత్తం డబ్బులు ఇప్పించి మమ్మల్ని మోసం చేసిన ఏజెన్సీ యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోక సరిత, కోక మదమ్మ, మరియమ్మ, రేణుక, నాగలక్ష్మి, మాధవి, ఎపూరి పద్మ, మల్లమ్మ, కొమ్ము పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలి

## - సీడీపీవో గంధం పద్మావతి

తిరుమలగిరి సాగర్, డిసెంబరు 20, ప్రభాతవార్త:

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో స్వరక్షా డే, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలను నివారించాలన్నారు. మహిళలపై నేరాలు, షీ సైబర్ టీమ్ గురించి, పిల్లలు చదువు మీద శ్రద్ధ లక్ష్యంపై కృషి చేయాలన్నారు. సరైన సమయంలో పోషక విలువలు కలిగిన అహారం తీసుకోవాలన్నారు. విద్యార్థులు అత్మస్థైర్యం ధైర్యంగా ఉండాలని, అపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 181,100. 109 ఫోన్ చేయాలన్నారు. విద్యార్థులకు 18 సంవత్సరాలు



నిండకుండానే పెళ్లి చేయడం నేరమన్నారు. కార్యక్రమంలో కస్తూరిభా కవిత, సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు రమణ, కళావతి, పాపమ్మ, ఝాన్సీరాణి తదితరులు ఉన్నారు.

# బొడ్డు రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన బొడ్డు రమేష్ భార్య బొడ్డు ఉపేంద్ర ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి రూ.5000, 50 కేజీల బియ్యం ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో కుంభం సతీష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువలేనివి

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొనకొండ రమేష్

తుంగతుర్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



తెలంగాణ పురపాలక శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి 12వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానాలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో సమస్యలు తెలుసుకుని, విద్యార్థులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ పేరుతో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్య క్రమాలు చేసినట్లు తెలిపారు. ఆయన ఆశయ సాదన కోసం ప్రతి సంవత్సరం విద్యార్థులకు మౌలిక వసతులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కస్తూర్బాలో నెలకొన్న సమస్యలను మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు దృష్టికి తీసుకపోనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విదా ర్థులు సద్వినియోగం చేసుకుని చదువులో అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కొత్తగూడెం సర ్పంచ్ నకిరేకంటి విజయ్, కటకం వెంకటేశ్వర్లు, రాములు యాదవ్, అక్కెనపల్లి రాములు, విజయ్, రంజిత్, కాసర్ల రాములు, కాసర్ల చంద్రు, దాశపెల్లి సతీష్, జటంగి మహేష్, నకిరేకంటి వీరన్న, కాసర్ల నాగన్న, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించాలి

కొండమల్లేపల్లి 20 ప్రభాతవార్త



చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గుండా వరలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలనఉ అన్నప్రాసన ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బేటి బచావో బేటి బడావో కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలు పుట్టగానే ముర్రుపాలు తాగించాలని దీని వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పౌష్టికాహారం అందిస్తే శరీర పెరుగుదలతో పాటు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు క్రాంతి, అంగన్‌వాడీ టీచర్ మావిళ్ల పద్మ, అరుణ, వెంకటమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.


# మృతురాలి కటుంబానికి పరామర్శ

త్రిపురారం,20డిసెంబర్,ప్రభాతవార్త:

మండలంలోని సత్యనా రాయణపురం గ్రామానికి చెందిన కోడూరు వెంకట్రావమ్మ అనారోగ్యంతో మృతి చెందా రు.బుధవారం ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించి,. కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారివెంట పాక్స్ మాజి చైర్మన్ బాల్తి సత్యనారాయణ, మీనారా

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



మండలంలోని తొండ గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య విద్యలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్‌బిఎస్‌కె బృందం (రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమం) పాఠశాలను సందర్శించి పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.సరళ, మమత, మండల విద్యాధికారి శాంతయ్య, ప్రదానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, మల్లికార్జున్, జానిబేగం, అనితకుమారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు, పరీక్షప్యాడ్లు పంపిణీ

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులకు గోదావరిఖనికి చెందిన ఎన్ఆర్ఐ బూట్లు, పరీక్షప్యాడ్లు బధవారం అందించారు. ఎన్ఆర్ఐ పిన్నింటి శ్రావణ్‌రెడ్డి దంపతుల కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.50వేల విలుచేసే బూట్లు, పరీక్షప్యాడ్లు పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐ తరపున రవిందర్‌రెడ్డి సరళ, శ్రీనివాస్‌రెడ్డి శారద లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని తరువాత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సహాకారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏమైన అవసరాలు ఉంటే తమను సంప్రదించాలన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బూట్లు, సాక్సులు, పరీక్షప్యాడ్లు అందించినందుకు దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ కమీటి సభ్యుడు



దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవికుమార్, డాక్టర్ దొమ్మాటి రవి, శ్రీనివాస్, రాజిరెడ్డి, మహేందర్, సంపత్, శారద, వినీత,ఉమాసుందరి, వీరేష్ తదతరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవాలయం చైర్మన్‌గా మోహన్‌శర్మ

## - అధిష్టానం పరిశీలనలో శర్మ పేరు

మంథని - ప్రబాతవార్త



దక్షిణ కాశీగా పేరుగాంచిన త్రివేణి సంగమ తీరంలో ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా మంథని పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అవధాని మోహన్‌శర్మ పేరు ప్రముకంగా వినిపిస్తుంది. గతంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం చేర్మన్‌గా పనిచేసిన మోహన్‌శర్మ ఆసమయంలో గోదావరినది పుష్కరాలు రావటంతో పుష్కరాల్లో భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించటంతో పాటు ప్రభుత్వ పరంగా దేవాలయానికి రావల్సిన నిధులను తీసుకవచ్చి అన్నివిధాలుగా దేవాలయాన్ని అభివృద్ది చేశారు. కాగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు విజయంలో మోహన్‌శర్మ తనదైన శైలీలో మంత్రాంగం నడిపించి శ్రీధర్‌బాబు విజయంలో కీలక భూమికను పోషించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితంగా ఉన్న మోహన్‌శర్మను తిరిగి రెండవ సారి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం చైర్మన్‌గా కాంగ్రెస్ అదిష్టానం నియమించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం దేవస్థానం పాలకమండలి రద్దు కావటంతో ప్రభుత్వం కొత్త పాలక మండలిని నియమించే అవకాశాలు ఉన్నాయి. గతంలో దేవస్థానం చైర్మన్ గా పనిచేసిన అనుభవం ఉన్న మోహన్‌శర్మనే తిరిగి ఆ పదవిలో కాం గ్రెస్ పార్టీ నియమించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు మోహన్‌శర్మకు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో కొంతమంది అదిష్టానం వద్దకు తీసుకెళ్లినట్లు తెలుస్తుంది.

# విద్యారంగ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

## టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యారంగంలో ఏళ్లుగా పేరుకపోయిన సుదీర్ఘ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం గంభీరావుపేట మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సమస్యలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. నూతన నియమాకాలు, పదోన్నతులు, బదిలీలు అర్థంతరంగా నిలిచిపోయాయని తెలిపారు. 317 నిర్భంద బదిలీల బాధిత సమస్యలు, యఫ్ఎల్ఎన్ ఉన్నతి, ఎఫ్ఆర్ఎస్‌లను తొలగించి స్వేచ్ఛగా చదువుచెప్పే అవకాశం కల్పించాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలన్నారు. గత ప్రభుత్వం అర్బాటంగా ప్రవేశపెట్టిన మన ఊరు-మన బడి పథకాని నీరు కార్చిందని వాపోయారు. సిఎస్ఆర్ గ్రాంట్స్ వెచ్చించి రంగులు మార్చారే తప్ప విద్య అభివృద్ధికి ఏ మాత్రం దోహదపడలేదన్నారు. కేజీ టు పీజీ ఆంగ్ల మాంధ్యమం అని గొప్పగా ప్రారంభించిన మండల మాడల్ పాఠశాలలో 20 ఉపాధ్యాయ పోస్టులు




ఖాళీగా ఉన్నాయన్నారు. తద్వారా విద్యా వ్యవస్థపై పాలకులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో స్పష్టమవుతుందన్నారు. పాఠశాల విద్యపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష నిర్వహించి సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంనాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి హన్మాండ్లు, కౌన్సిలర్ నరేందర్, మండల శాఖ అధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి బాల్‌రాజు, రాజేందర్, కృష్ణచైతన్య, శ్రీనివాస్, వేణులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనం పనులను పరిశీలించిన ఏఈ

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని లొంకకేసారం గ్రామంలో సర్పంచ్ ఎండి.మంజూర్ ఆద్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఏఈ రవి కుమార్ పరిశీలించారు.వేగవంతంగా పనులు జరిపి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంబొత్సవ కార్యక్రమం చేయాలని సూచించారు.వారి వెంట ఉప సర్పంచ్ ఓదెలు,వార్డు సభ్యులు ఉన్నారు.

# గీత కార్మికునికి గాయాలు

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామ సొసైటికి చెందిన రంగు హనుమంతు గౌడ్ బుధవారం ఉదయం 11 గంటలకి తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి కుడి కాలు విరిగి ఇతర బాగాలకి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే తోటి గీత కార్మికులు అతన్ని హాస్పిటల్ కు తరలించారు.

# మంథని వార్త

# మంథని మున్సిపల్ సమస్యలను పరిష్కరించండి

## - మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందించి ఇనుముల

మంథని - ప్రబాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుని ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు ఆకుల శ్రీనివాస్ మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునస్వామికి వినతిపత్రం అందించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలు ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆ వినతిపత్రంలో ప్రస్తావించారు. గతంలో ఉన్న వారి లాగా కాకుండా ప్రజలకు మేలు చేసేవిధంగా చర్యలు ఉండాలని వారు కోరారు.

# మంథనిలో ఘనంగా ముందస్తు క్రిస్‌మస్ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీరామనగర్ లోని సియోను చర్చిలో ముందస్తు క్రిస్‌మస్ వేడుకలను నిర్వహించారు. బుధవారం సియోను ప్రార్థనామందిరం ఆధ్వర్యంలో వాడవాడల తిరుగుతూ క్రిస్‌మస్ క్యారల్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్తు జననం ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. అనంతరం సహాపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఆజ్మీరా దయారాజ్, మంథని మార్క్, ప్రసన్నకుమార్, మంథని ప్రసాద్, సంఘం పెద్దలు అంకరి కుమార్, జోసెఫ్, అందె రమేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంటిలో చోరి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తాళం వేసిన ఇంటిలో చోరి జరిగిన సంఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని గజసింగవరం గ్రామానికి చెందిన దుబ్బాక శంకరయ్య అనారోగ్య నిమిత్తం ఎనమిది రోజుల క్రితం ఇంటికి తాళం వేసి ఎల్లారెడ్డిపేటకు వెళ్లి, బుధవారం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటికి వేసిన తాళాలు పగులగొట్టి ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోని రెండు గ్రాముల బంగారం, మూడు వేల నగదును ఎత్తుకేళ్లినట్లు గుర్తించి స్థానిక పోలీస్‌స్టేలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై మహేష్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి డాగ్ స్క్వాడ్ సహాయంతో ఇంటిని పరిశీలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న రాజన్న జోన్-3 డిఐజికి ఘనంగా వీడ్కోలు

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** బదిలీపై వెళ్తున్న రాజన్న జోన్-3 డీఐజీ కె.రమేష్ నాయుడుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఘనంగా వీడ్కోలు తెలిపారు. కరీంనగర్‌లోని కమీషనరేట్ కేంద్రంలో గల కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డిఐజి ఎంతో నిరాడంబరంగా ఉంటారని తెలిపారు. విధుల పట్ల ఖచ్చితమైన ప్రణాళికను కలిగిఉంటారని, అంకిత భావంతో వ్యవహరిస్తారని చెప్పారు. చాలా మంది అధికారులకు ఆయన స్ఫూర్తిదాయకమని డీఐజీ సేవలను కొనియాడారు. అనంతరం డీఐజీని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పరిపాలన సి.రాజు, ఏసీపీలు శ్రీనివాస్(సిఎస్‌బి), నరేందర్, విజయ్ కుమార్, మాధవి, వేణుగోపాల్, ప్రతాప్, కమీషనరేట్‌లోని ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.




# బెటాలియంలో హెల్త్ క్యాంప్

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియంలో కోణార్క్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం వైద్య శిబిరాన్ని కమాండెంట్ శ్రీనివాస్ రావు ప్రారంభించారు. కోణార్క్ ఆసుపత్రి న్యూరాలజిస్ట్ విక్రమ్ టీమ్‌తో బెటాలియం సిబ్బందికి నరాల బలహీనత వెన్నెముక,మెదడు యొక్క రుగ్మతల గురించి అవగాహన కల్పించారు.వివిధ రకాల టెస్టులను నిర్వహించారు. వ్యాధికి గల కారణాలు నివారణలను వివరించారు.ఈ సందర్భంగా బెటాలియం కమాండెంట్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ హెల్త్ ఈజ్ వెల్త్ అని పోలీస్ సిబ్బంది యొక్క విధులు మిగత వారితో పోల్చినప్పుడు భిన్నంగా ఉంటాయని ఎల్లప్పుడు విధి నిర్వహణలో ఉండటం వల్ల హెల్త్ గురించి కేర్ తీసుకునే టైమ్ ఉండదని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుని వ్యాయామం యోగ లాంటివి చేయాలని అన్నారు. సిబ్బంది అందరు ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నారాయణ, పార్థసారథి, అధికారులు ,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ సిబ్బంది సంక్షేమమే ధ్యేయం

**- విశ్రాంతి గదులను ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహాజన్**

**వేములవాడ, ప్రభాతవార్త:** పోలీస్ సిబ్బంది సంక్షేమమే ధ్యేయమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విశ్రాంతి గదులను బుధవారం ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ప్రాధాన్యత ఉంటుందని, అదేవిధంగా విధులు కూడా సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. పోలీస్ అంటే 24గంటలు పని చేసే ఉద్యోగి అని, విధులు ఎంత ముఖ్యమో విశ్రాంతి కూడా అంతే ముఖ్యమని తెలిపారు. పోలీస్ సిబ్బందిని పలకరిస్తూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి, వేములవాడ రూరల్ సిఐ, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.



# ఉపాధి పనులకు.. బ్రేక్

**మొదటి పేజీ తరువాయి..**

పనులు కావాల్సిన కూలీలు అధికారులను అడిగిన వెంటనే పనులు కల్పించాల్సిన అధికారులు యేడాదిగా పనులు కల్పించకపోవడంతో కూలీలు నిత్యం అవస్థలు పడుతున్నారు. పలుమార్లు పని కల్పించాలని కూలీలు ఉపాధి అధికారుల,ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన పట్టించుకునేవారే కరువయ్యారు. కూలీ పనులు దొరకక, వేరే పనులు దొరకక ఉపాధి హామీ కూలీలు నిత్యం కష్టాలు పడుతున్న వైనం పై ప్రత్యేక కథనం.. కోనరావుపేట మండల కేంద్రంలో గత యేడాదిగా ఉపాధి హామీ పనుల నిర్వహణ అధికారులు గాలికివదిలారు. నిత్యం మండల కేంద్రంలోనే ఉన్నతాధికారులు అందుబాటులోకి ఉన్నప్పటికి, ఉపాధి హామీ పథకం అమలు చేయకపోవడంతో అధికారులు నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది.కొంతకాలంగా పనుల నిర్వహణ చేపట్టకుండా, అధికారులు కాలయాపన చేయడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామంలో పనులు చేయించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్‌ను పక్కన పెట్టిన అధికారులు, తిరిగి ఆ ఫీల్డ్ అసిస్టెంట్‌ను తీసుకోవాలని ఉన్నతాధికారులు చూసినప్పటికి, రాజకీయ జోక్యంతో విధుల్లోకి తీసుకోవడం లేదు. దీంతో గతంలో నామమాత్రంగా పనులను సీనియర్ మెట్లు, పంచాయితీ కార్యదర్శులతో పనులు చేయిస్తే, అవకతవకలు జరిగాయి. కూలీలకు డబ్బులు చెల్లించడంతో చెతివాటం ప్రదర్శించడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, తిరిగి డబ్బులు కాజేసిన వారి నుంచి రివకరీ పెట్టారు.అప్పటి నుంచి గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహించడం పై అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు.గ్రామంలో 952 జాబ్‌కార్డులు యాక్టివ్‌గా ఉండగా, అందులో 652 వర్కింగ్ జాబ్‌కార్డులు ఉన్నాయి. 2019 వరకు 160 పైగా వంద రోజులు నిండిన కూలీలు ఉన్నారు. గతంలో ఒక్కరోజు 482 మంది ఉపాధి హామీ పనుల్లో కూలీలు హాజరైన సంఘటనలు ఉన్నాయి. అలాంటి గ్రామంలో ఉపాధి పనులు నిర్వహించకపోవడం పై కూలీలు,స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పీల్డ్ అసిస్టెంట్ విధులు నిర్వహించిన సమయంలో సజావుగా సాగిన పనులు, కొద్దిరోజులుగా పనులు నిర్వహించడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఫీల్డ్‌అసిస్టెంట్ నియమించి, పనులు యధావిధిగా సాగేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రతి గ్రామంలో ఇలాగే పనులు మందకోడిగా సాగడం కాకుండా, మరికొన్ని గ్రామాల్లో కూడా పనులు సాగడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఉపాధి కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కూలీలు, స్థానికులు కోరుతున్నారు.

**ఉపాధి పనులకు పైసల్ లేవటా**

**- పత్యాల ప్రకాషం, సీనియర్ మెటీ**



అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు నడుస్తున్న, మా గ్రామంలో మాత్రం పనులు ఊసేలేదు. కార్యదర్శి, సర్పంచ్,టెక్నికల్ అధికారికి, సర్పంచ్‌కు చెప్పిన పట్టించుకోలేదు. ఉపాధి పనులు చేయించేందుకు పైసల్ లేవని చెబుతున్నారు. ఉపాధి హామీని నమ్ముకోని ఉన్న తమకు పనులు చూపించకపోవడంతో మా పరిస్థితి దయనీయంగా మారింది. ఆరు నెలల నుంచి ఉపాధి పనుల్లో తట్టెడు మట్టి తీయలే.ఫీల్డ్ అసిస్టెంట్‌ను పెట్టకపోవడంతోనే పనులు జరుగుతలేదు.



**చేసిన పనులకు కూలీ పైసలు ఇయ్యాలే**

**- అంగూరి లక్ష్మి, ఉపాధి కూలీ**



పనులు ముచ్చటనే తీస్తలేరు. పనులు నడిచినప్పుడు చేసిన రెండు నెలల కూలీ పైసలు ఇప్పటికి ఇయ్యలే. పనులు చేసేటప్పుడు గాయమైనప్పటికి, వైద్య ఖర్చులు ఇయ్యలే. పైసల్ ఇప్పించాలని సార్ల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదు. ఉపాధి పనులు లేక రోజు ఇబ్బంది అయితుంది. మళ్ల పనులు చాలు చేసేలా సార్లు చూడాలే.

**పనులు అడిగిన ఇచ్చే వారేరి - యాస సదానందం, సీనియర్ మెటీ**



ఉపాధి పనులు కల్పించాలని సార్లను అడిగిన పట్టించుకునే వారే లేరు. సీనియర్‌మెటీగా పని చేస్తున్నారు. ఆరు సార్లు వంద రోజులు ఉపాధి హామీ పనులు పూర్తి చేసిన. కాని కొంతకాలంగా ఊళ్లో పనులు చేయించకపోవడంతో పూట గడవడం కష్టంగా మారింది. సార్లకు ఎన్నిసార్లు అడిగిన చేపిత్తామని చెప్పుతున్నారు, కానీ పనులు ఇచ్చే వారే లేరు.

**ఉపాధి పనిమీదనే బతుకుతున్నాం - పత్యాల సత్తయ్య, ఉపాధి కూలీ**



ఊళ్లో గుంటెడు భూమి లేదు. రోజు పని చేసుకుంటేనే బతుకుడు. ఉపాధి హామీ పని మీదనే బతుకుతున్నాం. చాలా రోజులు అవుతొంది పనులు లేక. వేరే పనులు చేసేందుకు ఎవరూ కూడా పిలుస్తలేరు. తెలిసిన పని చేద్దామంటే, సార్లు పనులు స్టాట్ చేస్తలేరు. వేరే ఊళ్లో పనులు నడుస్తున్నయి. ఇక్కడ మాత్రం నడుస్తలేవు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నప్పుడు మంచిగా పనులు నడిచినవి. ఇప్పుడు చేయించే వారే లేకుండా పోయారు. పనులు అడిగిన పట్టించుకునే వారే లేరు.

**పనులు ప్రారంభిస్తాం.. - శ్రీనివాస్, ఏపీవో కోనరావుపేట**



ఎన్నికల సమయంలో మాత్రమే పనులు నిలిచిపోయాయి. త్వరలోనే పనులు చేయిస్తాం. ఫీల్డ్‌అసిస్టెంట్ లేక పనుల నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకపోయి, ఫీల్డ్ అసిస్టెంట్ సమస్య లేకుండా చూస్తాం. ఇప్పటికే కూలీల నుంచి డిమాండ్ తీసుకున్నాం. పనులు యధావిధిగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటాం.


వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : బుగ్గారం, గొల్లపల్లి
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364